నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 12 | సంచిక : 329 | రంగారెడ్డి | ఎడిటర్ : ఏలె. పురుషోత్తం | 16 ఆదివారం,ఫిబ్రవరి,2025 | పేజీలు : 4+ | ₹3 |
|---|---|---|---|---|---|---|

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## శంషాబాద్‌ను మున్సిపాలిటీ గానే కొనసాగించాలి

### -బీజేపీ నేత కొండా పరమేష్ గౌడ్-

- జీవో 111 సమస్య పరిష్కారం అయ్యాక గ్రేటర్ లో విలీనం చేయాలని సూచన
- గ్రేటర్ లో విలీనం వల్ల ప్రజలకు పన్నుపోటు తప్పదని పరమేష్ గౌడ్ ఆందోళన.
- తక్షణమే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్





రాజేంద్రనగర్, ఫిబ్రవరి, 15(నగరనిజం ప్రతినిధి):శంషాబాద్ ను మున్సిపల్ గానే కొనసాగిస్తూ తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని బీజేపీ సీనియర్ నేత కొండా పరమేష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీని గ్రేటర్ హైదరాబాద్ లో విలీనం చేస్తే ప్రజలకు పన్నుల భారం తప్ప ఒరిగిందేమీ ఉండదని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అభివృద్ధికి ఆటంకంగా మారిన జీవో 111 నిబంధనలను ఎత్తివేశాక అప్పుడు గ్రేటర్ హైదరాబాద్ లో విలీనం చేయాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. రాబోయే వేసవి కాలాన్ని పెట్టుకొని ప్రజల ఇబ్బందుల దృష్ట్యా స్థానిక సంస్థలకు తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని పరమేష్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శంషాబాద్ మున్సిపల్ ను గ్రేటర్ హైదరాబాద్ లో విలీనం చేయాలని ప్రభుత్వ ప్రతిపాదన పట్ల కొండా పరమేష్ గౌడ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. శంషాబాద్ గ్రామపంచాయతీని మున్సిపాలిటీగా మార్చినప్పటికీ ప్రజలపై పన్నుల భారం తప్ప ఆశించిన రీతిలో అభివృద్ధి జరగలేదని ఆయన విమర్శించారు. అయితే తాజాగా శంషాబాద్ మున్సిపాలిటీ తో పాటు ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతం లోని పెద్ద గోల్కొండ, చిన్న గోల్కొండ, బహదూర్ గూడ, రషీద్ గూడ, హమీదుల్లానగర్, ఘాన్సిమియాగూడ గ్రామపంచాయతీలను గ్రేటర్ హైదరాబాద్ లో విలీనం చేయాలనే ప్రతిపాదనమే తక్షణమే విరమించుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతంలోని గ్రామపంచాయతీలను, మున్సిపాలిటీ గ్రేటర్ హైదరాబాద్ లో విలీనం చేయడం వల్ల ప్రజలకు ఒరిగిందేమీ ఉండదన్నారు. గ్రేటర్ హైదరాబాద్ ఒక మహా సముద్రం లాంటిదని, అలాంటప్పుడు గ్రామపంచాయతీలు మున్సిపాలిటీని గ్రేటర్ హైదరాబాద్ లో విలీనం చేయడం వల్ల ప్రజలకు మరిన్ని సమస్యలు ఉత్పన్నమవుతాయని కొండా పరమేష్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి చిన్న పనికి గ్రేటర్ హైదరాబాద్ అధికారుల చుట్టూ తిరగలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడక తప్పదన్నారు. దీనికి తోడు ప్రజలపై పన్నుల భారం అధికంగా ఉండనుందని పరమేష్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. జీవో ట్రిబుల్ వన్ నిబంధనల కారణంగా శంషాబాద్ మున్సిపాలిటీ తో పాటు మండలంలోని చాలా గ్రామాల్లో అభివృద్ధి అడుగంటిపోయిందన్నారు. అభివృద్ధి పట్ల ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా జీవో ట్రిబుల్ వన్ నిబంధనలను ఎత్తివేశాక అప్పుడు శంషాబాద్ మున్సిపాలిటీ తో పాటు గ్రామపంచాయతీలను గ్రేటర్ హైదరాబాద్ లో విలీనం చేస్తే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని కొండా పరమేష్ గౌడ్ స్పష్టం చేశారు.స్థానిక సంస్థలకు తక్షణమే ఎన్నికలు నిర్వహించాలి – కొండా పరమేష్ గౌడ్ ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తప్పవని కొండా పరమేష్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. రాబోయే వేసవి కాలంలో ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తక్షణమే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## కన్మనూరు గ్రామంలో ఐమాక్స్ లైట్ల ఏర్పాటుకు భూమి పూజ





నారాయణపేట, ఫిబ్రవరి 15,(నగరనిజం): నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని కనుమనూరు గ్రామంలో ఎంపీ మేడం అరుణమ్మ గెలిస్తే ఐమాక్స్ లైట్లు ఇస్తా అని మాట ఇచ్చి ఇచ్చిన మాట ప్రకారం శనివారం ఐమాక్స్లైట్లకు భూమి పూజ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి నర్సం గౌడ్ మరికల్ మండల బిజెపి అధ్యక్షుడు వేణుగోపాల్. వెంకట్ రెడ్డి. రాజేష్. శివకుమార్ సురేందర్ గౌడ్. నాగేష్. వెంకటేష్ శాంతప్ప వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు అల్ప ఆహారం పంపిణీ



నారాయణపేట,ఫిబ్రవరి 15, (నగరనిజం): నారాయణ పేట జిల్లాలోని జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ ధన్వాడ పాఠశాల యందుఎస్ఎస్సి విద్యార్థులకు ఉదయం పూట ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు.. ఈ సమయానికి విద్యార్థులు వివిధ గ్రామాల నుండి ఏమి తినకుండా బడికి వస్తున్న కారణంగా , దీనిని గమనించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. నరసింహ చారి గారు 122 మంది విద్యార్థులకు ప్రత్యేక చొరవతో 25 రోజులకు గాను అల్పాహారంగా ప్రతిరోజూ ఉప్మా , పొంగలి , సేమియా , పులిహోర , కిచిడి వంటి వంటకాలతో అందించుటకు తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేయడం జరిగింది. మొదటి రోజు ప్రారంభ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఉప్మా ను అల్పాహారంగా అందించారు.ఈ కార్యక్రమమును ధన్వాడ లోని అన్ని రాజకీయ పార్టీల నాయకులను, స్థానిక ఎం ఈఓ గాయత్రి ని ఆహ్వానించి ఇట్టి కార్యక్రమాన్ని వారి చేత ప్రారంభించడం జరిగింది. నేటి కార్యక్రమంలో స్థానిక ఏమ్మెల్యే ప్రతినిధిగా మాధవరెడ్డి , మాజీ ఎంపీటీసీ సుంకు ఉమేష్ గారు , సిపిఐ పార్టీ నాయకులు వెంకటేష్ గారు, బి ఆర్ఎస్ నాయకులు జుట్ల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ చైర్మన్ నీరటి రామచంద్రయ్య , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జట్టం లక్మయ్య గౌడ్, మాజీ కోఆపరేషన్ సభ్యులు రహ్మాన్ , మండల కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ చిట్టెం రాఘవేందర్ రెడ్డి , సూరి గౌడ్, చీరాల సుధాకర్ రెడ్డి, సంద లక్ష్మణ్, అచ్చిబాబు, పూజారి నర్సిములు, రాజు, బాలరాజు తదితర నాయకులు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరు అయిన నాయకులు స్పందించి, తమవంతుగా 15 మంది అల్పాహారం అందించుటకు ముందుకు రావడం జరిగింది.

## పోలీస్ అధికారులకు, సిబ్బందికి వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్

- పేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్





నారాయణపేట, ఫిబ్రవరి 15, ( నగరనిజం):డి–మోబిలైజేషన్ కార్యక్రమంలో భాగంగా నారాయణపేట జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది అందరికి అడిషనల్ ఎస్పీ ఎండీ రియాజ్ హూల్ హక్ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా, జడ్చర్ల డీటీసీ ట్రైనింగ్ సెంటర్ పోలీసులకు వార్షిక ఫైరింగ్ ప్రాక్టీసు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ పాల్గొని ఫైరింగ్ ప్రాక్టీస్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు, శాంతి భద్రతలు పరీక్షించడానికి జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది అందరూ ఆధునిక టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవడంతో పాటు అన్ని రకాల ఆయుధాల పరిజ్ఞానం పై పట్టు సాధించడానికి, ప్రజల రక్షణ కొరకు పోలీసుల వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరుచుకునేందుకు ఈ ఫైరింగ్ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని రెండు రోజులపాటు నిర్వహించిన ఫైరింగ్ శిక్షణను జిల్లా పోలీస్ అధికారులు సిబ్బంది అందరూ హాజరై ఫైరింగ్ ప్రాక్టీస్ చేయడం జరిగింది అని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎన్ లింగయ్య, ఆర్ ఐ అడ్మిన్ నరసింహ, సిఐ లు శివ శంకర్, రాజేందర్ రెడ్డి, సైదులు, ఆర్ఎస్ఐ శివశంకర్, ఎస్ఐ లు, జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తూరు మున్సిపాలిటీలో శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ 286వ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,కౌన్సిలర్స్



షాద్నగర్ ప్రతినిధి ఫిబ్రవరి 15 నగర నిజం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలో న కౌన్సిలర్ సోమ్లా నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ కుమార్ రెడ్డి హాజరై కొత్తూరు మున్సిపాలిటీలో సంత్ సేవాలాల్ 286వ జయంతి సందర్భంగా మాందోని బాయ్ మైసమ్మ వరకు నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ..కుల,మతాలను ప్రోత్సహించడం వల్లే అనేక ఇబ్బందులు వస్తాయని గ్రహించి సమాజంలో మనమంతా ఒక్కటే అన్న భావజాలాన్ని వెలుగెత్తి చెప్పిన గొప్ప యోగి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్ రెడ్డి, కౌన్సిలర్స్ కోస్గి శ్రీనివాస్,అనిత శ్రీనివాస్ గౌడ్, హేమ దేవేందర్ ముదిరాజ్, మాధవి గోపాల్ గౌడ్,మాజీ ఎంపిటిసి రాజేందర్ గౌడ్, మాదారం అనురాధ కృష్ణ గౌడ్, యువ నాయకుడు శివ చారి, మాజీ వార్డ్ సభ్యుడు గోవింద్ నాయక్,సురేందర్,అంజి నాయక్, వీరమోని శ్రీను ముదిరాజ్,లక్ష్మయ్య,తుప్పర రవి,రాఘవేందర్,సాగర్,అనిల్ తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ గుడి వద్ద అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి







షాద్నగర్ ప్రతినిధి ఫిబ్రవరి 15 నగర నిజం: కొత్తూరు మండలంలోని మల్లాపూర్ గుడి తాండ లో శ్రీ శ్రీ సేవాలాల్ 286 వ జయంతి ఉత్సవాలకు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి, హాజరై ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి, మల్లాపూర్ మాజీ ఉపసర్పంచ్ పిన్నింటి హరిత మధుసూదన్ రెడ్డి, దంపతులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..లంబాడీల్లో జ్ఞాన జ్యోతి వెలిగించి గిరిజనులకు విద్య వైద్యం కోసం కృషి చేశారన్నారు. సంచార జీవితం గడుపుతున్న గిరిజనుల బతుకుల్లో వెలుగులు నింపడం కోసం ఎంతో కృషి చేశారన్నారు. భక్తి, ఆరాధనలు నింపారన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్ రెడ్డి,గుడి పూజారి పాండు,మాజీ సర్పంచులు రాందాస్ నాయక్, రవి నాయక్,మాజీ ఉపసర్పంచ్లు దశరథ్ నాయక్, దయానంద్ గుప్తా,గుడి చైర్మన్ దశరథ్, జయేందర్ రెడ్డి,దయానంద రెడ్డి,చిర్ర సుధాకర్,దయ్యాల మల్లేష్,బోకుల రాజు,రాములు గౌడ్,శ్రీరాములు,శ్రీశైలం, రాందాస్,శంకర్, తండవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం

- నారాయణపేటడీస్పీ . నల్లపు లింగయ్య
- నేరాల నిర్మూలనకై, శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం



నారాయణపేట, ఫిబ్రవరి 15, ( నగర నిజం): పేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు మరికల్ మండల కేంద్రంలోని మధ్వార్ రోడ్, గజాలమ్మ గడ్డ కాలనీలో శనివారం తెల్లవారుజామున 06 గంటల నుండి 8.30 గంటల వరకు డీఎస్పీ ఎన్ లింగయ్య గారి ఆధ్వర్యంలో ,సీఐ లు 02, ఎస్ఐ –06, ఏఎస్ఐ –03, లు 06, పిసిలు, స్పెషల్ పార్టీ సిబ్బంది మొత్తం 77 మంది పోలీసు అధికారులు, సిబ్బంది తో ఆకస్మికంగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. 06 పార్టీలుగా విడిపోయి ఆరు ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించి కొంతమంది వ్యక్తిగత వివరాలు సేకరించి ఎవరైనా కొత్త వ్యక్తులు షెల్టర్ తీసుకుంటున్నారా అని చెక్ చేసి 150 ఇళ్లను సోదాలు నిర్వహించడం జరిగింది అని తెలిపారు. సరైన పత్రాలు లేని 65 ద్విచక్ర వాహనాలు, 03 గుడ్స్ ఆటోలు, 1 కారు, స్వాధీనం చేసుకోవడం జరిగింది. వాహనాలకు సంబంధించి సరైన ధృవ పత్రాలు చూయించి తమ వాహనాలు తిరిగి తీసుకెళ్ళాలని తెలిపారు.ఈ సందర్భంగా డీఎస్పీ గారు మాట్లాడుతూ.... నేరాల నిర్మూలన కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని, ప్రజల రక్షణ, ప్రజలకు భద్రత భావం, సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి , ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు గాని వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని మరియు చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని కోరారు. వాహనాలు నడిపే టప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. వాహనాల సంబందించిన అని ధ్రువపత్రాలు రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ కలిగి ఉండాలి అన్నారు. మహిళల భద్రతే పోలీస్ లక్ష్యం అన్నారు. మహిళ పట్ల, చిన్న పిల్లల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన, వారిని మానసిక, శారీరకంగా హింసించిన వారిపట్ల చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని తెలిపారు.ప్రజలు, మహిళలు ఆపద సమయంలో, ఎవరైనా చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన, యువకులు గుంపులు గా ఏర్పడి బహిరంగ మద్యపానం సేవించిన, ప్రజా శాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రజల రక్షణ కొరకు పోలీసులు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారు అని తెలిపారు. వ్యాపార సముదాయాల దగ్గర, కాలనీ లలో, గ్రామాలలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ. కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాల లో సీసీ కెమెరాలు కీలక పాత్ర వహిస్తాయని తెలిపారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని సీసీ కెమెరాలు ఉండటం వల్ల ఎవరైనా దొంగతనాలు చేయడానికి అయినా, అమ్మాయిలను, మహిళలను వేధించాలన్న, అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించడానికి భయపడతారని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని డిఎస్పి గారు తెలిపారు. తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుతాయని ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని డీఎస్పీ తెలిపారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐ లు రాజేందర్ రెడ్డి, శివ శంకర్, ఎస్ఐ లు రాము, రమేష్, కృష్ణం రాజు, మహిళా ఎస్సైలు రేవతి, మహేశ్వరి నవీద్, లు లు స్పెషల్ పార్టీ పోలీస్, పోలీసు కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టా మహోత్సవం



ఖమ్మం ,ఫిబ్రవరి 15,(నగర నిజం )ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల పరిధిలోని చెరువు మాదారం గ్రామపంచాయతీ బీసీ కాలనీలో నూతన ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అత్యంత భక్తి శ్రద్ధలతో వేద మంత్రాల మధ్య శాస్త్ర బద్ధంగా నిర్వహించారు. ఈ ప్రతిష్ట మహోత్సవానికి పరిసర గ్రామాలు రాజారాంపేట రాయి గూడెం బుద్ధారం అజయ్ తండా గ్రామాల నుండి భక్తులు మహిళలు పాల్గొని అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ప్రతిష్ట మహోత్సవంలో పురోహితులు జొన్న భట్ల ప్రసాద్ బీసీ కాలనీవాసులు రెడ్డి బోయిన సైదులు ఇంటి గురవయ్య ఇంటి ప్రసాద్ ఇంటి నరసయ్య దాసరి శ్రీను దాసరి శివ లతోపాటు పలువురు కాలనీవాసులు నిర్వాహకులు పాల్గొన్నారు.

# సబ్ రేషన్ డీలర్ షాప్ ప్రారంభం

- మక్తల్ ఎమ్మెల్యే వాకటి శ్రీహరి




నారాయణపేట, ఫిబ్రవరి 15, ( నగరనిజం):నారాయణపేట జిల్లాలోని మక్తల్ మండలంలోని ఎర్నాగన్ పల్లి గ్రామంలో సబ్ రేషన్ డీలర్ షాప్ ను ప్రారంభించిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి గారు మరియు ప్రభుత్వ అధికారులు, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు ప్రజలు పాల్గొన్నారు.

# ఓల్డ్ కర్నూల్ రోడ్డులో ఆక్రమణలపై జీహెచ్ఎంసీ అధికారుల ఉక్కుపాదం

- ఫుట్ పాత్ లను ఆక్రమించుకొని చేపట్టిన అక్రమ నిర్మాణాల కూల్చివేత





రాజేంద్రనగర్, ఫిబ్రవరి 15(నగరనిజం ప్రతినిధి):రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై అధికారులు ఉక్కు పాదం మోపుతున్నారు. ఇప్పటికే రాజేంద్రనగర్ పరిధి మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని దుర్గా నగర్ చౌరస్తా వద్ద రోడ్డు పక్కన ఫుత్ పాత్ పై వెలసిన అక్రమ నిర్మాణాలను తొలగించిన జీహెచ్ఎంసీ అధికారులు... శనివారం నాడు మరోసారి ఆక్రమణలపై కొరడా ఝులిపించారు. భారీగా పోలీసు పథకాలను మోహరించిన జీహెచ్ఎంసీ అధికారులు జేసీబీ సాయంతో ఆక్రమణలను కూల్చి వేశారు. రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ సర్కిల్ పరిధిలోని పలుచోట్ల కొందరు అక్రమార్కులు దర్జాగా రోడ్లను ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. ప్రధానంగా ఫుట్ పాత్ స్థలాలను ఆక్రమించుకొని తాత్కాలిక దుకాణాలు ఏర్పాటు చేయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అయితే శంషాబాద్ విమానాశ్రయానికి వెళ్లే ప్రధాన మార్గం చాంద్రాయణగుట్ట నుండి ఉడంగడ్డ, మైలార్ దేవుపల్లి, దుర్గా నగర్ చౌరస్తా, కాటేదాన్, ఓల్డ్ కర్నూలు రోడ్డు ప్రాంతాల్లో రోడ్డుకు ఇరువైపులా ఫుత్ పాత్ స్థలాలను ఆక్రమించుకొని తాత్కాలిక దుకాణాలు ఏర్పాటు చేశారు. దీనివల్ల నిత్యం ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. గంటల తరబడి వాహనాలు జామ్ అవుతుండడంతో విమానాశ్రయానికి వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు ఫుట్ పాత్ స్థలాలు ఆక్రమణకు గురికావడంతో రోడ్డు పూర్తిగా కుదించుకుపోతోంది. దీంతో ట్రాఫిక్ సమస్యను నివారించడం ట్రాఫిక్ పోలీసులకు తలకు మించిన భారంగా మారుతోంది. ఈ నేపథ్యంలో ఫుట్ పాత్ స్థలాల ఆక్రమణలపై దృష్టి సారించిన రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్ఎంసీ అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఈ మేరకు ఆక్రమణలపై ఉక్కు పాదం మోపుతూ ఎక్కడికక్కడ కూల్చివేతలు చేపడుతున్నారు. తాజాగా శనివారం నాడు కాటేదాన్ – గగన్ పహాడ్ రోడ్డులో రోడ్డుకు ఇరువైపులా ఫుత్ పాత్ స్థలంలో వెలసిన పలు ఆక్రమణలను కూల్చివేశారు. కూల్చివేతలను అడ్డుకోవడానికి నిర్మాణదారులు అడ్డుకోవడానికి ప్రయత్నించారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తతకు దారితీసింది. అయితే భారీగా పోలీసు బలగాలను మోహరించిన అధికారులు.... తగ్గేదే లేదంటూ కూల్చివేతలు కొనసాగించారు. మరోవైపు ట్రాఫిక్ సమస్యకు కారణం అవుతున్న ఆక్రమణల తొలగింపు పై ప్రజల నుండి సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

# ఘనంగా శ్రీ సేవాలాల్ జయంతి వేడుకలు

- గిరిజనుల ఆధ్వర్యంలో ర్యాలీ




నారాయణపేట,ఫిబ్రవరి 15, ( నగర నిజం ): నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో ఇందిరా గాంధీ చౌరస్తాలో శనివారం శ్రీ సేవాలాల్ జయంతి వేడుకలను గిరిజనుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని మరికల్ గ్రామంలోని విద్యుత్ సబ్స్టేషన్ నుండి పెట్రోల్ బంక్ వరకు ఆట పాటలతో ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందిరాగాంధీ చౌరస్తా వద్ద సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశాంత్ కుమార్ రెడ్డి, పేట జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి, సిపిఐ నాయకులు పి.వెంకటేష్, నాయకులు రాఘవేంద్ర, టైసన్ రాఘవేంద్ర, వీరారెడ్డి, బీసీ సంఘం జిల్లా నాయకులు గొల్ల కృష్ణయ్య,బిజెపి పార్టీ అధ్యక్షులు మంగలి వేణుగోపాల్, గొల్ల రాజేష్, వెంకటేష్, గిరిజనులు, గిరిజన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

- నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పరిణికా రెడ్డి



నారాయణపేట,ఫిబ్రవరి 15, ( నగర నిజం):బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ.సేవాలాల్ మహారాజ్ జయంతి ని పురస్కరించుకొని శనివారం నారాయణపేట జిల్లా కేంద్రం తో పాటు నారాయణపేట నియోజకవర్గం లో ని వివిధ మండలాలతో పాటు నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం.పర్ణిక రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై వేడుకల్లో పాల్గొన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున సేవాలాల్ జయంతి నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీలో ఎమ్మెల్యే డా.చిట్టెం.పర్ణిక రెడ్డి పాల్గొన్నారు.అంతకుముందు బారంబావి దగ్గర నారాయణపేట ఆర్డీవో రాంచందర్ రావ్ పూజలు నిర్వహించి ర్యాలీని ప్రారంభించారు.అనంతరం ధన్వాడ మండలం బుడ్డమర్రి తాండ,దామర్ గిద్ద మండలం వత్తు గుండ్ల తాండ, మరియు కోయిలకొండ మండలం లోని పలుగుతాండ తో పాటు కోయిల కొండ మండల కేంద్రంలో జరిగిన సంత్ శ్రీ.సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం.పర్ణిక రెడ్డి పాల్గొన్నారు.జయంతి వేడుకల్లో బంజారా మహిళల వస్త్రధారణ ధరించి లంబాడా,బంజారా మహిళలతో కలిసి నృత్యం చేస్తూ ఎమ్మెల్యే డా. చిట్టెం. పర్ణిక రెడ్డి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ వారి బోధనలు సమాజాన్ని సన్మార్గంలో నడిపించాయన్నారు.వారి బోధనలు గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపాయన్నారు.ఈ సందర్భంగా బంజారా సోదరులకు జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అందరు కూడా పండుగ వాతావరణం లో వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షిచారు.బంజారాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.గత పదేళ్లలో గత ప్రభుత్వం గిరిజన తండాలను నిర్లక్ష్యం చేసిందన్నారు.రాబోయే రోజుల్లో గిరిజన తండాల్లో మౌలిక వసతులు కల్పించి తాండాలను అన్ని విధాలుగా అభివృద్ధి పరుచుతామన్నారు.ఈ జయంతి వేడుకల్లో వివిధ మండలాల బంజారా నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 15,( నగరనిజం): రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని శనివారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి ఈ సందర్భంగా ఈనెల 23వ తేదీ ఆదివారం నాడు కొంపల్లి హైందవ గౌరిక్ కన్వెన్షన్ లో జరిగే తమ కూతురు వివాహానికి, వివాహ ఆహ్వాన పత్రిక ఇచ్చి ఆహ్వానించిన ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి . అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పానుకులంగా స్పందించి తప్పకుండా వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో. తదితరులు పాల్గొన్నారు.

# సింగల్ విండో పదవులు ఆరు నెలలు పొడిగింపు



**నారాయణపేట, ఫిబ్రవరి 15, ( నగర నిజం ): కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం సింగల్ విండో పదవులను ఆరు నెలలుగా పొడిగించడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, జిల్లా అధికారులకు ధన్వాడ సింగల్ విండో చైర్మన్ వై వెంకట్రామారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.**

# మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ విద్యార్థులకు సూచనలు




మేడ్చెల్ మల్కాజిగిరి/నగరనిజం : కృషి, పట్టుదల, క్రమశిక్షణే విజయానికి కీలకమని, పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించి భవిష్యత్తు లక్ష్యాన్ని ఏర్పరచుకొని ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ గౌతం విద్యార్థులకు సూచించారు.శనివారం కీసర మండలంలోని బోగారంలో గల మహాత్మా గాంధీ – జ్యోతిబా పూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ (బాలుర) స్కూల్ జూనియర్ కాలేజీని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించి, వారు భవిష్యత్తులో ఏ రంగాన్ని ఎంచుకోవాలనే విషయంపై అవగాహన కల్పించారు.కష్టపడి చదివితేనే మెరుగైన భవిష్యత్తు సాధ్యమని స్పష్టం చేసిన కలెక్టర్, విద్యార్థులను ఉత్తమ ఫలితాల కోసం ప్రేరేపించారు. భోజనశాలలో టేబుల్లు, కుర్చీలు తగిన సంఖ్యలో ఏర్పాటు చేయాలని ప్రిన్సిపల్‌కి సూచించారు. అలాగే, అవసరమైన మరమ్మత్తులను నిర్వహణ ఖర్చుల నుంచి కొంత మినహాయించి చేపట్టాలని యాజమాన్యానికి సూచించారు.వంటశాల, స్టోరురూం పరిశీలించిన కలెక్టర్, వంట సామగ్రిని తడి లేకుండా నిల్వ ఉంచాలని ఆదేశించారు. విద్యార్థులకు మెను ప్రకారం భోజనం అందుతున్నట్లు నిర్ధారించుకున్నారు.ఫస్ట్ ఫేజ్ జేఈఈలో 89% సాధించిన కె. తరుణ్‌ను అభినందించిన కలెక్టర్, అతనికి అవసరమైన స్టడీ మెటీరియల్, చేయూత అందించేందుకు ప్రిన్సిపల్‌కి ఆదేశాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకట ఉపేందర్ రెడ్డి, కీసర తహసీల్దార్ అశోక్, ఇంఛార్జి ప్రిన్సిపల్ కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయండి



కార్యకర్త సమస్యలు మాట్లాడుతున్న బిజెపి జిల్లా నాయకులు


రాయికోడ్, ( నగర నిజం)ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి గెలిపించుకోవాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరాకులకర్ణి, జిల్లా ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండల పార్టీ అధ్యక్షులు నాగరాజ్ అధ్యక్షతన మండల కేంద్రమైన రాయికోడ్ లో బిజెపి మండల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. బిజెపి అభ్యర్థులను గెలిపిస్తేనే ఉపాధ్యాయ, పట్టా బద్రుల, సమస్యలు పరిష్కారం నోచుకుంటాయని వివరించారు. అందుకు అభ్యర్థులు గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల పని చేయాలని వారు కోరారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఓటర్లకు వివరించి బిజెపికి ఓటుసేలా నచ్చ చెప్పాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆందోల్ నియోజకవర్గం నాయకులు చంద్రశేఖర్, మురళి యాదవ్, జగదీశ్వర్, సందీప్ గౌడ్, తుకారాం, రాజు తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ - రాళ్లగూడ రోడ్డు విస్తరణ చేపట్టండి




- ట్రాఫిక్ సమస్య తలనొప్పిగా మారిందని ప్రజల ఆవేదన
- ఫుత్ పాత్ స్థలాల ఆక్రమణ పై చర్యలు తీసుకోవాలని శంషాబాద్ ప్రజల డిమాండ్
- అక్రమార్కులకు ఆదాయ వనరుగా మారిన ఫుట్ పాత్ స్థలాలు

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 15(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ రాళ్లగూడ రోడ్డును తక్షణమే విస్తరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా రోడ్డు విస్తరణ చేపట్టాలని ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. మరోవైపు ఫుట్ పాత్ స్థలాలను ఆక్రమించుకొని దుకాణాలు నెలకొల్పుతున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని జీహెచ్ఎంసీ అధికారులు ఆక్రమణలపై ఉక్కు పాదం మోపుతుంటే శంషాబాద్ లో మాత్రం అధికారులు ఆక్రమణలపై దృష్టి సారించడం లేదని ప్రజల నుండి సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి.రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రాళ్లగూడ రోడ్డు లో అనునిత్యం ట్రాఫిక్ సమస్య తలనొప్పిగా మారింది. అసలే ఇరుకు రోడ్డు... ఆపై పెరిగిన వాహనాల రద్దీ తో ట్రాఫిక్ సమస్య పద్మ వ్యూహాన్ని తలపిస్తోంది. శంషాబాద్ ఆర్టీసీ బస్టాండ్ నుండి రాళ్లగూడ మీదుగా రోడ్డు విస్తరణ చేపట్టాలని గత కేసీఆర్ ప్రభుత్వం సంకల్పించింది. అయితే రాష్ట్రంలో ప్రభుత్వం మారడం తో పాటు కాంట్రాక్టర్ల గొడవ కారణంగా రోడ్డు విస్తరణ పనులు ముందుకు సాగడం లేదు. నర్కూడ వద్ద రోడ్డు విస్తరణ కోసం అక్కడక్కడా రోడ్డు విస్తరణ పనులు మొదలు పెట్టిన అధికారులు...శంషాబాద్ లో మాత్రం ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ప్రధానంగా శంషాబాద్ ఆర్టీసీ బస్టాండ్ నుండి రాళ్లగూడ వరకు ఆక్రమణలతో రోడ్డు పూర్తిగా కుదించుకు పోయింది. పార్కింగ్ స్థలాలు వదలకుండానే ఎలాంటి అనుమతులు లేకుండా భారీగా కమర్షియల్ భవనాలను నిర్మిస్తున్నారు. దీంతో వ్యాపార లావాదేవీలు నిమిత్తం వ్యాపార సముదాయాలకు చేరుకునే జనం పార్కింగ్ స్థలాలు లేక రోడ్లపైనే వాహనాలను పార్కింగ్ చేయాల్సిన దుస్థితి నెలకొంది. దీనికి తోడు రోడ్డు పక్కన ఉన్న ఫుట్ పాత్ స్థలాలను ఆక్రమించుకుంటున్న కొందరు దర్జాగా తాత్కాలిక వ్యాపార దుకాణాలను నెలకొల్పుతున్నారు. ఇవి కొందరికి జీవనోపాధిగా మారగా... మరికొందరికి కల్పతరువుగా మారింది. ఫుట్ పాత్ స్థలాలను ఆక్రమించుకొని తాత్కాలికంగా దుకాణాలు ఏర్పాటు చేయిస్తున్న కొందరు రోజుకు 500 వందల నుండి 1000 రూపాయల చొప్పున వసూలు చేస్తూ జేబులు నింపుకుంటున్నారు. దీంతో అసలే ఇరుకు రోడ్డు.... ఆపై ఫుత్ పాత్ స్థలాలపై ఏర్పాటు చేస్తున్న దుకాణాలతో ట్రాఫిక్ సమస్య మరింత జటిలమవుతోంది.



**• జరిమానాలు విధిస్తున్న ట్రాఫిక్ పోలీసులు**

రోడ్లమీద వాహనాలను పార్కింగ్ చేస్తూ ట్రాఫిక్ సమస్యకు కారణం అవుతున్న వారికి శంషాబాద్ ట్రాఫిక్ పోలీసులు అడపాదడపా చలానాలు విధిస్తున్నారు. శంషాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నాగభూషణరావు,సీఐ రాజు సారధ్యంలో ట్రాఫిక్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ చర్యలు తీసుకుంటున్నప్పటికీ పరిస్థితులు ఎలాంటి మార్పు కనిపించడం లేదు. అయితే తాత్కాలిక చర్యలు కాకుండా సమస్య పరిష్కారానికి శాశ్వత చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**• అధికారుల ప్రేక్షక పాత్ర**

ట్రాఫిక్ సమస్య ఇంత జటిలంగా మారుతున్నా సంబంధిత మున్సిపల్ శాఖ అధికారులు ప్రేక్షక పాత్ర వహించడం తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫుత్ పాత్ స్థలాలను ఆక్రమించుకొని నెలకొల్పిన దుకాణాలను తొలగించడంతోపాటు తక్షణమే శంషాబాద్ ఆర్టీసీ బస్టాండ్ నుండి రాళ్లగూడ రోడ్డును విస్తరించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ సర్కిల్ పరిధిలో చేపట్టినట్లుగానే శంషాబాద్ లో కూడా ఆక్రమణలను తొలగించి తమ ట్రాఫిక్ కష్టాలను తీర్చాలని ప్రజలు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.



Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# గనుల రంగ అభివృద్ధిపై భారత గనుల ఇంజినీర్ల సంఘం హైదరాబాద్ శాఖ జాతీయ సదస్సు ప్రారంభం





హైదరాబాద్, ఫిబ్రవరి 14, (నగరనిజం) : భారత గనుల ఇంజినీర్ల సంఘం హైదరాబాద్ శాఖ ఆధ్వర్యంలో "గనుల అద్భుతాలు: ఆత్మనిర్భర్ వికసిత భారత్ 2047 వైపు ముందడుగు" అనే అంశంపై జాతీయ సదస్సు ప్రారంభమైంది. ఈ రెండు రోజుల సమావేశంలో గనుల పరిశ్రమకు సంబంధించిన ప్రముఖులు, విధాన నిర్ణయాధికారులు, నిపుణులు పాల్గొని భవిష్యత్తు అవకాశాలు మరియు సవాళ్లను చర్చించారు.సదస్సు ప్రారంభ కార్యక్రమంలో భారత ప్రభుత్వ గనుల సంస్థ (ఎన్ఎమ్‌డీసీ) లిమిటెడ్ అధ్యక్షుడు-సమగ్ర నిర్వాహకుడు (అదనపు బాధ్యత) శ్రీ అమితవ ముఖర్జీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే, టాటా ఉక్కు ఉపాధ్యక్షుడు శ్రీ డి.బి. సుందర రామన్, ఎన్ఎమ్‌డీసీ లిమిటెడ్ మాజీ సమగ్ర నిర్వాహకుడు డాక్టర్ ఎన్.కె. నందా, భారత బొగ్గు సంస్థ (సీఐఎల్) మరియు కేంద్ర బొగ్గు సంస్థ (సీసీఎల్) మాజీ సంచాలకుడు (సాంకేతిక) శ్రీ బి. వీరారెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీ జి. ధనంజయ రెడ్డి, ఎన్ఎమ్‌డీసీ సంచాలకుడు (ఉత్పత్తి) శ్రీ జోయ్‌దీప్ దాస్‌గుప్తా తదితర ప్రముఖులు పాల్గొన్నారు.ఎన్ఎమ్‌డీసీ సమగ్ర నిర్వాహకుడు (అదనపు బాధ్యత) శ్రీ అమితవ ముఖర్జీ మాట్లాడుతూ, "భారతదేశ అభివృద్ధిలో గనుల పరిశ్రమ కీలక పాత్ర పోషిస్తోంది. సమాజానికి గనుల ప్రయోజనాలను అందించేందుకు సమర్థవంతమైన విధానాలను అమలు చేయడం అవసరం" అని అన్నారు. గనుల రంగం యువ ప్రతిభను ఆకర్షించేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని ఆయన నొక్కిచెప్పారు. హైదరాబాద్ శాఖ అధ్యక్షుడు ఎన్ఎమ్‌డీసీ లిమిటెడ్ సంచాలకుడు (సాంకేతిక) శ్రీ వినయ్ కుమార్ మాట్లాడుతూ, "భారతదేశ గనుల రంగం గణనీయమైన పురోగతి సాధిస్తోంది. గనుల కేటాయింపులను వేగవంతం చేయడం ఉత్పాదకతను పెంచుతుంది" అని తెలిపారు. కృత్రిమ మేధస్సు ఆధారిత సమాచార నిల్వ నిర్వహణ ద్వారా అన్వేషణ సామర్థ్యాన్ని పెంచవచ్చని వివరించారు.భారత బొగ్గు సంస్థ మాజీ సంచాలకుడు (సాంకేతిక) శ్రీ బి. వీరారెడ్డి, "భారతదేశం గనుల రంగంలో ప్రపంచంలోని ఇతర దేశాలతో పోలిస్తే వెనుకబడింది. దీనిని అధిగమించేందుకు ఆధునిక సాంకేతికతను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది" అని అన్నారు. టాటా ఉక్కు ఉపాధ్యక్షుడు శ్రీ డి.బి. సుందర రామన్, "లోతైన సముద్ర అన్వేషణ, తక్కువ కార్బన్ ఉద్గార గనికరణ, స్థిరమైన అభివృద్ధిని కలిగించే విధానాల ప్రాముఖ్యత" గురించి చర్చించారు.సదస్సులో విద్యావేత్తలు, పరిశ్రమ నిపుణులు గనుల సాంకేతికతలు, విధాన చట్రాలు, స్థిరమైన అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలపై కీలక ప్రదర్శనలు చేశారు. ఎన్ఎమ్‌డీసీ, జేఎస్‌డబ్ల్యూ, ఏఎన్/ఎంఎస్, ఎన్ఎమ్‌డీసీ ఉక్కు వంటి సంస్థలు ప్రదర్శన సెషన్లలో పాల్గొన్నాయి. హైదరాబాద్ శాఖ గనుల పరిశ్రమలో విశిష్ట సేవలు అందించిన ప్రముఖులను సత్కరించింది. భారత బొగ్గు సంస్థ (సీఐఎల్) మాజీ సంచాలకుడు (సాంకేతిక) శ్రీ బి. వీరారెడ్డి, భారత ప్రభుత్వ గనుల భద్రతా ప్రధాన సంచాలకుడి కార్యాలయం ఉప ప్రధాన సంచాలకుడు శ్రీ వి. లక్ష్మీనారాయణ, ఎన్ఎల్‌సీ ఇండియా లిమిటెడ్ మాజీ సమగ్ర నిర్వాహకుడు శ్రీ బి. సురేందర్ మోహన్, సింగరేణి బొగ్గు సంస్థ (ఎస్‌సీసీఎల్) మాజీ ప్రధాన కార్యనిర్వాహక అధికారి శ్రీ ఆర్.కె.జి. అమర్‌నాథ్, టాటా ఉక్కు గనుల రెసిడెంట్ సంచాలకుడు శ్రీ ఎం. ఫసిహుద్దీన్ తదితరులు ఈ గౌరవాన్ని అందుకున్నారు.ఈ జాతీయ సదస్సు ఫిబ్రవరి 15న కూడా కొనసాగుతుంది. గనుల పరిశ్రమ అభివృద్ధి, విధానాల పురోగతి, స్థిరమైన అభివృద్ధి మార్గదర్శకాలను చర్చించేందుకు ముమ్ముందు మరిన్ని కీలక సమావేశాలు నిర్వహించనున్నారు.

# సుగుణ చికెన్ మార్కెట్ ప్రారంభించడం మంత్రి తుమ్మల



ఖమ్మం :ఫిబ్రవరి 15 (నగర నిజం బ్యూరో ) ఖమ్మం జిల్లా రఘునాథపాలెం రింగ్ సెంటర్లో సుగుణ చికెన్ మార్కెట్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకుడు భుక్యా రమేష్ ను అభినందించారు. నాణ్యమైన చికెన్ను ప్రజలకు అందించే మంచి పేరు తెచ్చుకోవాలని అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కమతం మురళి సాదు రమేష్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బోడా ఉపేందర్ నాయక్ ధరావత్ రామ్మూర్తి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# టీసీఐఐ పార్క్‌కు భూసేకరణ నిమిత్తం మేడ్చెల్ జిల్లా కలెక్టరు భూపరిశీలన



మేడ్చెల్ మల్కాజిగిరి/నగరనిజం : జీనోం వ్యాలీ మెయిన్ రోడ్డు నుండి తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రీయల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (పార్కుకు ప్రత్యామ్నాయ రహదారి కోసం భూసేకరణ ప్రక్రియలో పురోగతి నిమిత్తం మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు క్షేత్రస్థాయిలో భూపరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు ప్రణాళికా మ్యాప్‌లను పరిశీలించి, మురారిపల్లి గ్రామస్థుల అభిప్రాయాలను స్వీకరించారు. ప్రజయ్ వాటర్‌ఫ్రంట్ ముందు నుండి రోడ్డుకై అవసరమైన స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ పర్యటనలో ఆర్డీఓ ఉపేందర్ రెడ్డి, సంబంధిత అధికారులూ, గ్రామస్థులూ పాల్గొన్నారు. అధికారుల ఈ క్షేత్రస్థాయి పరిశీలనతో భూసేకరణ ప్రక్రియ వేగం పుంజుకోనుందని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.

# గోళ్ళ స్వర్ణలత దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా ఓబిసి సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు



ఖమ్మం :ఫిబ్రవరి 15,(నగర నిజం బ్యూరో) పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం భైరవునిపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గోళ్ళ శ్రీనివాసరావు సతీమణి గోళ్ళ స్వర్ణలత దశ దిన కర్మ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఓబిసి సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు పాల్గొని, వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు..ఈ కార్యక్రమంలో గండు సైదులు,మాజీ వైస్ ఎంపిపి పతానపు నాగయ్య, మండల బీసీ సంఘం అధ్యక్షుడు బోయిన రేణుకరావు, మాజీ యంపిటిసి సూరేపల్లి రామారావు,డేగల రోశయ్య,కాలంగి నాగేశ్వరరావు,డేగల వేణు, పాల్గొన్నారు.

# శంషాబాద్ లో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం - ట్రాఫిక్ సీఐ రాజు

- ఆక్రమణలపై ఇప్పటికే మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడి





రాజేంద్రనగర్, ఫిబ్రవరి 15(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ లో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజు వెల్లడించారు. ప్రధానంగా శంషాబాద్ లో ట్రాఫిక్ సమస్యకు కారణం అవుతున్న రోడ్డు స్థలాల ఆక్రమణ పై మున్సిపల్ అధికారుల తో కలిసి చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. మరోవైపు రోడ్లపై అడ్డదిడ్డంగా వాహనాలను పార్కింగ్ చేస్తున్న వారిపై జరిమానాలు విధిస్తూ చర్యలు తీసుకుంటున్నట్లు సీఐ రాజు వెల్లడించారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రాళ్లగూడ రోడ్డులో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉందని ఆయన తెలిపారు. వాహనాల రద్దీకి అనుగుణంగా రోడ్డు విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. మరోవైపు శంషాబాద్ - రాళ్లగూడ రోడ్డులో ఫుత్ స్థలాల ఆక్రమణల వ్యవహారంపై శంషాబాద్ లో ట్రాఫిక్ సమస్య సృష్టిస్తున్న ఫుట్ పాత్ దుకాణాలు"అనే శీర్షికతో ఇటీవల"నగర నిజం" దినపత్రికలో ప్రచురితమైన ప్రత్యేక కథనం పట్ల ట్రాఫిక్ సీఐ రాజు తన స్పందనను తెలిపారు. ఫుట్ పాత్ స్థలాలను ఆక్రమించి ఇష్టానుసారంగా దుకాణాలు ఏర్పాటు చేస్తున్న విషయం వాస్తవమేనని ఆయన అంగీకరించారు. అయితే ఈ విషయాన్ని ఇప్పటికే శంషాబాద్ మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ఆయన వెల్లడించారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం త్వరలోనే మున్సిపల్ అధికారులతో కలిసి చర్యలు తీసుకుంటామని సీఐ రాజు స్పష్టం చేశారు.

# చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

- తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల పరిరక్షణ కమిటీ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యుడు పుట్టపాక సుధీర్ కుమార్



హైదరాబాద్, ఫిబ్రవరి 15 (నగర నిజం) : చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్ పై ఇటీవల జరిగిన దాడి హిందూ ధార్మిక సంప్రదాయాలపై ఘోరమైన దాడిగా భావించదగిన విషయం. ఆలయ అర్చకులు భగవంతుని సేవలో నిత్యం తపిస్తూ, భక్తులకు ఆధ్యాత్మిక మార్గదర్శనం చేసేవారు. అలాంటి పవిత్రమైన సేవను నిర్వర్తించే అర్చకులపై దాడి జరగడం తీవ్రంగా కలచివేసే సంఘటన.ఈ ఘటన హిందూ ధర్మానికి, ఆలయ సంప్రదాయాలకు, బ్రాహ్మణ సమాజానికి అగౌరవకరమైనది. ఇలాంటి చర్యలు సనాతన సంప్రదాయాలను కించపరిచే విధంగా ఉంటాయి. హిందూ ఆలయ పూజారుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి.ఈ దాడిని తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల పరిరక్షణ కమిటీ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యుడు పుట్టపాక సుధీర్ కుమార్ తీవ్రంగా ఖండించారు. సంబంధిత అధికారులు నిందితులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని, ఆలయ పూజారులకు ప్రత్యేక భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. హిందూ సమాజం ఐక్యంగా ఉండి ధార్మిక సంక్షేమాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ ఘటనపై భక్తజనం కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఆలయ అర్చకులకు తగిన రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. హిందూ సంప్రదాయాలను కాపాడేందుకు, ఆధ్యాత్మిక సేవకులను గౌరవించేందుకు హిందూ సంఘాలు ముందుకు రావాలని వారు అన్నారు.

# సహాభవన టౌన్ షిప్ సమస్యలపై స్పందన

- నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్




నాగోల్ ,ఫిబ్రవరి ,15 (నగరనిజం) :డివిజన్ పరిధిలోని సహాభవన పట్టణ సముదాయ (టౌన్ షిప్) సమస్యలను పరిష్కరించేందుకు కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ రాజీవ్ స్వగృహ ప్రధాన నిర్వాహక అధికారి (జనరల్ మేనేజర్) నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, సహాభవన పట్టణ సముదాయంలో మౌలిక సదుపాయాల లోపంతో నివాసితులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పట్టణ సముదాయానికి సరైన ప్రహరీ గోడ (కాంపౌండ్ వాల్) లేకపోవడం వల్ల బయట జంతువులు లోపలికి ప్రవేశించి ప్రజలకు ఇబ్బందికర పరిస్థితి ఏర్పడుతోంది. పట్టణ సముదాయం కొనుగోలు చేసి రెండు సంవత్సరాలు గడిచినా, భూగర్భ స్థలం (సెల్లార్ ప్రాంతం)ను అప్పగించకపోవడంతో వాహనాలను రోడ్డుపైనే ఉంచాల్సి వస్తోంది. అదనంగా, మురుగు నీటి పైపుల లీకేజీలు నివాసితులకు అసౌకర్యాన్ని కలిగిస్తున్నాయి. గతేడాది తెలంగాణ రాష్ట్ర పురపాలక అభివృద్ధి సంస్థ (టిఆర్ఎస్‌సిఎల్) వర్షపు నీటి లీకేజీ సమస్యను పరిష్కరించేందుకు టవర్లపై మరమ్మతులు చేపట్టినా, నిర్మాణంలో తలెత్తిన లోపాల కారణంగా ఫ్లాట్‌ల గోడలు నీరు పీల్చుకుని పగుళ్లు ఏర్పడుతున్నాయి.ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ, కార్పొరేటర్ గారు ప్రధాన నిర్వాహక అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు. దీనిపై స్పందించిన ప్రధాన నిర్వాహక అధికారి, అన్ని సమస్యలను తక్షణమే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ రవీందర్ రెడ్డి, సహాయక ప్రధాన నిర్వాహక అధికారి అనిల్ రెడ్డి, పట్టణ సముదాయ సభ్యులు నల్ల మునీందర్, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, రాకేష్, చంద్రశేఖర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# దమాయపల్లిలో సేవాలాల్ జయంతి వేడుకలు



ఫిబ్రవరి 16,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా కోయిలకొండ మండలం దమాయపల్లి గ్రామపంచాయతీ పరిధిలో శ్రీ శ్రీ సంత సేవాలాల్ 286 వ జయంతి పురస్కరించుకొని గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ దగ్గర శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ గారి జయంతి వేడుకలు నిర్వహించడమైనది.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాకేష్, చంద్రరాజు నాయక్,శ్రీను నాయక్,హనుమంతు నాయక్, భీమనాయక్, రాంసింగ్ నాయక్,గోవింద నాయక్,జి.రవికుమార్,కే.ప్రవీణ్ కుమార్,వర్ధ వెంకటేష్,రమేష్ శివకుమార్ గౌడ్,పుల్లప్ప,రాజు,హుస్సేన్ తోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రమాదకర రహదారిపై ప్రయాణం ఎలా,,,?

- ప్రజల ప్రాణాలు కోల్పోయిన ప్రభుత్వానికి పట్టింపు లేదు
- రహదారి పనులు పూర్తి చేయాలని తుమ్మలూరు గ్రామస్తులు రాస్తారోకో





మహేశ్వరం ఫిబ్రవరి 15 (నగరనిజం)ప్రమాదకర రహదారిపై ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని తుమ్మలూరు గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల పరిధిలోని తుమ్మలూరు మహేశ్వరం ప్రధాన రహదారిపై నిత్యం వేలాది వాహనాలు నడుస్తుంటాయి, గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తుమ్మలూరు గేట్ నుండి మహేశ్వరం మండల కేంద్రం వరకు డబుల్ లైన్ రోడ్డును మంజూరు చేసింది. శ్రీశైలం రహదారి నుండి తుమ్మలూరు వరకు సగం రోడ్డును పూర్తి చేసి తుమ్మలూరు నుండి మహేశ్వరం మండల కేంద్రం వరకు రోడ్డు అలాగే అధ్వానంగా తయారైందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కంకర తేలిన రోడ్డుపై వెళ్తుంటే వాహనాల టైర్ల కింద నుండి రాళ్లు తగిలి ప్రమాదాలు జరిగి మరణిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దుమ్ము ధూళితో టూవీలర్ వాహనాదారులు నిత్యం రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని వారు ఆందోళన వ్యక్తపరిచారు. గడిచిన వారం రోజుల్లోనే ముగ్గురికి తీవ్ర గాయాలయ్యి ఆసుపత్రి పాలయ్యారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు స్పందించి ప్రమాదకరంగా మారిన రహదారిని పూర్తి చేయాలని తుమ్మలూరు గ్రామస్తులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జాతీయ రహదారిని దిగ్బంధం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ మేరకు మహేశ్వరం సిఐ వెంకటేశ్వర్లు గ్రామస్తులకు హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

# కందుకూరు మండల్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్‌గా కత్తుల వెంకటేష్



మహేశ్వరం ఫిబ్రవరి 15 (నగరనిజం) :కందుకూరు మండల్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ గా మండల పరిధిలోని బాచుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కత్తుల వెంకటేష్ ను నియమించారు. ఈ మేరకు శనివారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు తాను మరింత కృషి చేస్తానని ఆయన తెలిపారు. అనంతరం తనకు పదవి రావడానికి సహకరించిన పార్టీ సీనియర్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు దేప భాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఏనుగు జంగారెడ్డి, బొక్క జంగారెడ్డి, సభావట్ కృష్ణ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత



- **మహేశ్వరం విద్యుత్ అధికారి ఏఈ చక్రపాణి**

మహేశ్వరం ఫిబ్రవరి 15 నగరనిజం నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫర నిలిపివేస్తున్నట్లు మహేశ్వరం మండల్ విద్యుత్ అధికారి ఏఈ చక్రపాణి ఒక ప్రకటనలో తెలిపారు. నేడు విద్యుత్ లైన్ల మరమ్మత్తుల కారణంగా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ప్లాస్టిక్ పార్క్ చిరిపాల్, రెన్యూసిస్, ఫ్యాబ్సిటీ, జన్నాయిగూడ ,తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఆయన తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సంస్థకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# బొమ్మ పెట్టు - ప్రైజ్ కొట్టు. .!




హైదరాబాద్, ఫిబ్రవరి 15 (నగరనిజం): స్కూల్ విద్యార్థులు 'ప్రకృతి పర్యావరణ' అంశంపై గీసిన "బొమ్మ పెట్టు –ప్రైజ్ కొట్టు " అని ప్రముఖ పర్యావరణ పరిరక్షణ సంస్థ 'ఈపీడీసీ' (ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ అండ్ డెవలప్మెంట్ కౌన్సిల్ ) పిలుపునిస్తోంది. ఇంటివద్దే బొమ్మ గీసి art.epdcindia.com వెబ్సైటు లో అప్లోడ్ చేయాలి. జూనియర్–సీనియర్ విభాగాల్లో 5వేలు, 3వేలు, 2వేల రూపాయలు ప్రధాన బహుమతులతోపాటు మరో 10 మందికి కనసొలేషన్ బహుమతులు. ప్రతి విద్యార్థి 'పార్టిసిపేషన్ సర్టిఫికెట్ ' 24 గంటల తర్వాత డౌన్లోడ్ చేసుకోవచ్చు. విజేతలకు బహుమతులు మార్చి 22 అంతర్జాతీయ నీటి దినోత్సవం సందర్భంగా ప్రదానం జరుగుతుంది. విద్యార్థులూ త్వరపడండి. ...పర్యావరణ పరిరక్షణ తోనే మానవ మనుగడ. అది విద్యార్థుల అవగాహన తోనే సాధ్యం. .! పూర్తి వివరాలు వెబ్సైటు లో చూడాలని కోరారు.

# "సాహెబ్, ఢిల్లీ వెళ్ళడానికి నా దగ్గర డబ్బు లేదు"



- **దయచేసి అవార్డును పోస్ట్ ద్వారా పంపండి**
- **ఇవి పద్మశ్రీ అవార్డు గ్రహీత హల్ధర్ నాగ్ మాటలు**

ఒడిశా ఫిబ్రవరి15 (నగరనిజం న్యూస్ ) మూడు జతల బట్టలు, ఒక తెగిన రబ్బరు చెప్పుల జత, ఒక అంచులేని కళ్ళజోడు మరియు రూ. 732 డిపాజిట్ కలిగిన హల్ధర్ నాగ్ – అతని పేరు ముందు 'శ్రీ' అనే పదం ఎప్పుడూ చేర్చబడలేదు, అతనికి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ ప్రకటించింది. ఇది ఒడిశాకు చెందిన హల్ధర్ నాగ్, అతను సంబల్పురి భాష మాట్లాడతాడు. ఆయన ఒక ప్రసిద్ధ కవి. ప్రత్యేకత ఏమిటంటే, అతను ఇప్పటివరకు రాసిన అన్ని కవితలు మరియు 20 నవలలు అన్ని కంఠతా వచ్చు. . ఇప్పుడు ఆయన రచనల సంకలనం 'హల్ధార్ గ్రంథావళి2' సంబల్పూర్ విశ్వవిద్యాలయంలో పాఠ్యాంశాల్లో భాగంగా చేయ బడుతుంది.అలాంటి గొప్ప వ్యక్తికి వినమ్ర ప్రణామాలు..

# ఐటిఐఆర్ ఫుల్ ఫాం నాకు తెలియదు.. రఘునందన్ంతా చదవుకోలేదు

- **చదువు నీకు అహంకారం నేర్పింది రఘునంధన్**
- **ఐటీఐఆర్ తీసుకువస్తే..రఘునంధన్ రావు కు శాలువా కప్పి సత్కరిస్తా**
- **ఎంపీ రఘునందన్ రావు కు జగ్గారెడ్డి కౌంటర్..**



హైదరాబాద్ ఫిబ్రవరి 15 (నగరనిజం న్యూస్ )ఎంపీ రఘునందన్ రావుకు జగ్గారెడ్డి కౌంటర్ ఇచ్చారు .ఐటిఐఆర్ ఫుల్ ఫాం నాకు తెలియదు..రఘునందన్ంతా చదవుకోలేదు..కానీ ఐటీఐఆర్ వల్ల రాష్ట్రానికి కలిగే లాభం తెలుసునాన్నారు. .గతంలో సంగారెడ్డి లో ఐఐటీ పెట్టాలనుకుంటున్నా అని వైఎస్సార్ అడిగారు.. నిజానికి ఆరోజు ఐఐటీ అంటే నాకు తెలియదు..కానీ సీఎం అడిగారంటే ఇంపార్టెంట్ అని భావించి వెంటనే ఓకే చెప్పా..ప్రజల జీవితాల పై నాకు చాలా అవగాహన ఉంది.వైఎస్సార్ కు చాలా గొప్ప గుణం ఉంది..బిఆర్ఎస్ ఎమ్మెల్యే గా ఉన్న నాకు కంది లో ఐఐటీ ఇచ్చారు..ఐఐటీ పెట్టే సమయంలో భూములు ఏమైనా కొనుక్కుంటావా అని వైఎస్సార్ నన్ను అడిగారు..కానీ ఐఐటీ ఆలస్యం అవుతుందని ,వెంటనే ప్రకటన చేయమని కోరా..చదువు నీకు అహంకారం నేర్పింది రఘునంధన్..నీలాగ నేను లా బుక్స్ చదవలేదు.. ప్రజల మనస్తత్వం చదివా.. ప్రజల అవసరాలను గుర్తించా..బీజేపీ అధికారంలోకి వచ్చాక ఐఐటీ ని గాలికొదిలేసారు.30 ఏళ్ళ క్రితం ముంబై పోవై అనే అటవీ ప్రాంతంలో ఐఐటీ పెట్టారు.. ఇప్పుడు అది గ్రేటర్ ముంబై అయింది.నేను వైఎస్సార్ అడిగినప్పుడు ఫుల్ ఫాం గురించి ఆలోచిస్తే..కంది లో ఐఐటీ వచ్చేది కాదు.ఐఐటీ తెచ్చిన నన్ను ఫుల్ ఫాం గురించి అడుగుతవా రఘు..ఐటీఐఆర్ తీసుకొచ్చి నవ్వండి కిషన్ రెడ్డి.. ఉత్తమాటలతో కాదు..ఈ నాలుగేళ్ల లో మీరు ఐటీఐఆర్ తెస్తరో లేదో తేల్తది..మీకు చేతకాదని చెప్పిన నాడు.. మేమేంటో చూపస్తాం..రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయిన రోజు ఐటీఐఆర్ తీసుకువస్తా..ఐటీఐఆర్ తీసుకువస్తే..రఘునంధన్ రావు కు శాలువా కప్పి సత్కరిస్తా..300 సీట్ల తో రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రి చేస్తరు.. ఇది నా రాజకీయ అంచనా ,నమ్మకం. అని అన్నారు.

# విజయవంతంగా ముగిసిన స్విస్ ఇండియన్ స్పోర్ట్స్ లీగ్

- **దావోస్ పర్యటన సందర్భంగా ట్రోఫీని ప్రదర్శించిన తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి**



స్విట్జర్లాండ్ ఫిబ్రవరి 15 (నగరనిజం న్యూస్ ) సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని ప్రారంబమైన స్విస్ ఇండియన్ స్పోర్ట్స్ లీగ్ ఈ నెల 15 తో ముగిసింది. వరంగల్ వారియర్స్ ప్రారంభ సీజన్‌లో ఛాంపియన్‌గా నిలిచింది. తొలి సీజన్‌లో ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్లో వరంగల్ వారియర్స్ 6 పరుగుల తేడాతో కాకతీయ నైట్ రైడర్స్‌పై విజయం సాధించింది. ఇటీవల దావోస్ పర్యటనకు వెళ్లిన సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి క్రీడాకారుల సమక్షం లో ప్రదర్శించారు.వరంగల్ వారియర్స్ నిలకడగా క్రికెట్ ఆడి 5 లీగ్ గేమ్‌లలో 4 గెలిచి లీగ్ పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది. హైదరాబాద్ హిట్టర్స్ రెండో స్థానంలో నిలవగా, కాకతీయ నైట్ రైడర్స్ ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించిన మూడో జట్టు. టోర్నమెంట్‌లో ఆల్ రౌండ్ ప్రదర్శనకు రవితేజ పేర్ని మ్యాన్ ఆఫ్ ద సిరీస్‌గా ఎంపికయ్యాడు.2025 సంక్రాంతి సందర్భంగా, స్విస్ తెలుగు %చీ=×% ఫోరమ్ తొలిసారిగా స్విట్జర్లాండ్‌లో ఫ్రాంచైజీ ఆధారిత క్రికెట్ లీగ్‌ను సగర్వంగా ప్రారంభించింది. ప్రారంభ ఎడిషన్‌లో తెలుగు రాష్ట్రాల్లోని ప్రముఖ ప్రదేశాలు మరియు ప్రాంతాల పేర్లతో 6 బృందాలు ఉన్నాయి. తెలుగు మాట్లాడే రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలతో గుర్తింపు పొందిన వ్యక్తులతో, భారతదేశంలోని మూలాలకు తిరిగి సమాజాన్ని కనెక్ట్ చేస్తూ ఆరోగ్యకరమైన, పోటీతత్వ క్రీడా సంస్కృతిని ప్రోత్సహించడం లీగ్ యొక్క భావన. ప్రారంభ ఎడిషన్‌లో పాల్గొనే 6 జట్లు క్రింద ఉన్నాయి1. శ్రీనివాస్ గొడుగునూరి మరియు విద్యాధర్ టేకేటికి చెందిన అమరావతి టైటాన్స్,2. రామ కృష్ణ పాలిక యాజమాన్యం గోదావరి సూపర్ కింగ్స్,3. బాలాజీ కింతడ మరియు రామ కృష్ణ ప్రయాగ యాజమాన్యంలోని హైదరాబాద్ హిట్టర్స్,4. శేషు మామిళ్లపల్లి మరియు శ్రీనివాస్ కొత్తపల్లికి చెందిన కాకతీయ నైట్ రైడర్స్,5. ప్రసాద్ బాబు మరియు అమర్ కవికి చెందిన వైజాగ్ వైకింగ్స్,6. వరంగల్ వారియర్స్ కిషోర్ తాటికొండ మరియు శ్రీధర్ గండె యాజమాన్యం.ప్రారంభ ఎడిషన్ 2025 జనవరి 12 తేదీన ఇండోర్ గ్రౌండ్‌లో జరిగింది. మ్యాచ్‌లు నాణ్యమైనవి మరియు గొప్ప స్ఫూర్తితో ఆడాయి. గత కొన్ని వారాలుగా జట్లు విస్తృతంగా ప్రాక్టీస్ చేశాయి, తద్వారా వారు మైదానంలో తమ అత్యుత్తమ ప్రదర్శనను కనబరిచారు.ఆలోచనలు, ప్రయత్నాలు మరియు ఆర్థిక సహాయంతో మాకు మద్దతు ఇచ్చిన బృందాలు మరియు భాగస్వాములను స్వంతం చేసుకోవడానికి ముందుకు వచ్చిన కమ్యూనిటీ సభ్యులందరికీ ఈ సందర్భంగా స్విస్ ఇండియన్ స్పోర్ట్స్ లీగ్ ధన్యవాదాలు తెలియజేసింది. సరైన స్ఫూర్తితో ఆడే ఉత్తేజకరమైన మరియు పోటీతత్వ క్రీడా ప్రయాణానికి ఇది ప్రారంభం మాత్రమేనని తాము విశ్వసిస్తున్నట్లు ఇండియన్ స్పోర్ట్స్ లీగ్ ప్రతినిధులు పేర్కొన్నారు.

# జ్ఞానాన్వేషణకై మనస్సును కేంద్రీకరించాలి

- **ప్రముఖ సాహితీవేత్త బడుగు శ్రీరాములు**







చౌటుప్పల్ ఫిబ్రవరి 15 (నగరనిజం న్యూస్ ) విద్యార్థులు జ్ఞానాన్వేషణ కొరకు మనసును పాఠ్యాంశములపై శ్రద్ధ వహించాలని ప్రముఖ సాహితీవేత్త బడుగు శ్రీరాములు సూచించారు. చౌటుప్పల పురపాలక కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శనివారం శ్రీ పాలకుర్ల శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్ మరియు బడుగు రామస్వామి కమలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్విజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కర్నే శివకుమార్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన బడుగు శ్రీరాములు మాట్లాడుతూ విజ్ఞత, వివేకం సమకాలీన విజ్ఞానం పెరగడానికి ఈ క్విజ్ పోటీలు దోహదం చేయనని అన్నారు.శ్రీ పాలకూర శివయ్య గౌడ్ మారక ఫౌండేషన్ చైర్మన్ పాలకుర్ల మురళీ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల జీవిత లక్ష్యం అనే శిల్పానికి శిల్పులు విద్యార్థులే అని అన్నారు. పుస్తక పట నములోనే అనుక్షణం ఆనందాన్ని పొందాలన్నారు. అవరోధాలనే అవకాశాలుగా మలుచుకొని లక్ష సాధనకై కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో 13 బృందాలు పాల్గొనడం జరిగినది.విజేతలకు పుస్తకాలతో పాటునగదు బహుమతులు అందజేయడం జరిగినది . కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మహేందర్ రెడ్డి మరియు భాస్కర్ పాల్గొన్నారు పుస్తకాలతో పాటు నగదు పారితోషికం అందజేసారు.

# కులగణన సర్వేను సద్వినియోగం చేసుకోండి

- **తుక్కుగూడ మున్సిపాలిటీ కమిషనర్, వాణి,**




మహేశ్వరం ఫిబ్రవరి 15 (నగరనిజం)ఇంతకుముందు ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వేలో పాల్గొనని కుటుంబాలు ఎవరైనా ఉంటే ప్రభుత్వం మరో అవకాశం కల్పించిందని తుక్కుగూడ మున్సిపాలిటీ కమిషనర్ వాణి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమే కోరారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నేటినుండి ఈనెల 28వ తేదీ వరకు రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ మున్సిపాలిటీ కార్యాలయంలో సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే కౌంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. కావున తుక్కుగూడ మున్సిపాలిటీ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

# భీమా కుటుంబానికి ధీమా

- **శ్రీరామ్ లైఫ్ బ్రాంచ్ మేనేజర్ సత్యనారాయణ**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15 నగర నిజం : బీమా కుటుంబానికి ధీమా అంటూ వికారాబాద్ బ్రాంచ్ లోని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బీమా చెక్ పంపిణీ చేశారు. వికారాబాద్ బ్రాంచ్ మేనేజర్ సత్యనారాయణ మాట్లాడుతూ మన బ్రాంచ్ లో జీవిత బీమా చెక్కు కుమారి గొల్ల శ్రీజకు, అమృతమ్మ కి గ్రామం పులిపోనిపల్లి మండల్ అన్వాడ గొల్ల అనిత 22,000 ప్రీమియంను సేల్స్ ఆఫీసర్ నవాబ్ నర్సింలు బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ వినయ్ కుమార్ రెడ్డి పాలసీని కట్టించడం జరిగింది. గత మూడు సంవత్సరాల క్రితం పాలసీ తీసుకోవడం జరిగింది గత సంవత్సరం ఆగస్టు మాసంలో గుండెపోటుతో మరణించింది. ఆమెకు కుమారి శ్రీజకు 3,08,550 చెక్కు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ హైదరాబాద్ జోన్ డీజీఎం నరేందర్ వికారాబాద్ డివిజన్ శ్రీనివాస్ వికారాబాద్ బ్రాంచ్ ఏరియా మేనేజర్ సత్యనారాయణ చేతుల మీదుగా చెక్కు అందజేయడం జరిగింది.ప్రతి ఒక్కరూ జీవిత బీమా పొందడం వలన వారి కుటుంబానికి ఆర్థికంగా చాలా భద్రత ఆ కుటుంబానికి ఆర్థిక నిభద్రత ఏర్పడుతుంది కనుక ప్రతి ఒక్కరూ జీవిత బీమా కుటుంబ పెద్ద కు కచ్చితంగా తీసుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ సిబ్బంది బ్రాంచ్ మేనేజర్ సత్యనారాయణ,బిడియం వినయ్ కుమార్ రెడ్డి,బిడియం రామచందర్, బిడియం సంజు,బీడీఇ మమత,బీడీఈ కుమార్,డెవలప్మెంట్ ఆఫీసర్స్ వెంకటయ్య నర్సింలు,కుమార్ రాజు,అనంతరెడ్డి,పోచయ్య సురేష్,అనిత, సత్యమ్మ,సేల్స్ ఆఫీసర్స్ అనురాధ అంజయ్య రాజు రవి వెంకటయ్య, సి పరమేశ్వర్, అరుణ్,కృష్ణారెడ్డి శ్రీనివాస్ పద్మ తుల్జమ్మ అరుణ్ శేఖర్ పవిత్ర మధు కిరణ్ జయ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బిషప్ కౌన్సిల్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా దేవ కృప ఫ్రాన్సిస్



హైదరాబాద్ ఫిబ్రవరి 15 (నగరనిజం న్యూస్ )తెలంగాణ బిషప్ కౌన్సిల్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా దేవ కృప ఫ్రాన్సిస్ ఎన్నికైనారు. అమీన్ పూర్ మున్సిపల్ పాస్టార్ కౌన్సిల్ అధ్యక్షుడు గా గత రెండు సంవత్సరాలుగా విలువైన సేవలు అందించిన అనుభవం, విద్యార్థులకు కళాశాల విద్యా బోధన, కంప్యూటరూ విద్యాబోధన, వ్యాయామ కళాశాల విద్యా బోధన మరియూ ఆధ్యాత్మిక బైబిల్ పాఠశాల లో విద్యార్థులకు విద్యా బోధన అందించారు అపార అనుభవం సామర్థ్యం కలిగిన ఉన్నారు. దైవజనులు ఒక తాటికి తీసుకురావడానికి ఆయన చేసినకృషి చేశారు. సంగారెడ్డి జిల్లాలో ఉన్న ప్రతి బిడ్డ కౌన్సిల్లోకి ఆహ్వానించి సంగారెడ్డి జిల్లా ను బలోపేతం చేయాల్సిందిగా తెలంగాణ బిషప్ కౌన్సిల్ కోరింది. అంతేకాకుండ తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ బిషప్ కౌన్సిల్ని బలోపేతం చేయడానికి మీరు సహాయ సహకారాలు అందించాలని తెలంగాణ బిషప్ కౌన్సిల్ ఫౌండర్ ప్రెసిడెంట్ బిషప్ విక్రమ్ పాల్ కోరారు. దేవ కృప ఫ్రాన్సిస్ ను సంగారెడ్డి జిల్లాకు ప్రెసిడెంట్ గా నియమించినందుకు మనస్ఫూర్తిగా కోరుకుంటూ అభినందనలు తెలిపారు.

# తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జిగా మీనాక్షి నటరాజన్ నియామకం



- **హార్థిక శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు కోన రాజశేఖర్**
- **దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీని మరింత బలోపేతం చేస్తాం**

ఫిబ్రవరి 16,(నగరనిజం ప్రతినిధి) ఏఐసిసి ప్రెసిడెంట్ మల్లికార్జున కార్గే తొమ్మిది రాష్ట్రాలకు కొత్త ఇన్చార్జిలను నియమించారు.దీనిలో భాగంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జిగా సీనియర్ నాయకురాలు మీనాక్షి నటరాజన్ పార్టీ అధిష్టానం నియమించింది. ప్రస్తుత ఇంచార్జ్ దీప్ దాస్ మున్సీ స్థానంలో మీనాక్షి నటరాజన్ బాధ్యతలు చేపట్టనున్నారు.ఈ సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండల కాంగ్రెస్ నాయకులు కొన రాజశేఖర్ మీనాక్షి నటరాజన్ హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.అదే విధంగా దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని తెలియజేశారు. సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా గౌరవ ఎంపీ శ్రీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారి ఆదేశం మేరకు గౌరవ జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి గారు మరియు దిశా కమిటీ మెంబర్ వడ్ల నందు గారి మార్గ నిర్దేశంలో కోటపల్లి మండల అధ్యక్షుడు కందూరి శివకుమార్ ఆధ్వర్యంలో కోటపల్లి మండల పరిధిలోని బార్వాది తండా మద్గుల్ తాండ నాసన్పల్లి తండా మరియు కంకణాలపల్లి గ్రామ పరిధిలోని మలిచేట్పల్లి తండా లో బంజారా సోదరులను కలిసి సేవాలాల్ జయంతి శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు తినిపించడం జరిగిందిఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగార్జున రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు రావిరాల రవి నరసింహారెడ్డి సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి రాజు నవీన్ బాల్రాజ్ నరేష్ ప్రకాష్ రాథోడ్ కిషన్ రావు మరియు ఆయా గ్రామాల గిరిజన సోదరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

## ఘనంగా సంత్ శ్రీ శ్రీ శ్రీ సేవాలాల్ జయంతి వేడుకలు,భూమి పూజ

- ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు




ఖమ్మం నగర నిజం ప్రతినిది, ఫిబ్రవరి 15 ఖమ్మం నియోజవర్గం రఘునాదపాలెం జింకల తండా క్రాస్ రోడ్డు వద్దసంత్ శ్రీ శ్రీ శ్రీ సేవాలాల్ 286 వ జయంతి వేడుకలలో పాటు మహారాజ్ మందిర నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వారితో డీసీసీ ప్రెసిడెంట్ పువ్వల దుర్గాప్రసాద్ మాజీ శాసన మండల సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, కార్పొరేటర్ లకవత్ సైదులు నాయక్ మాలోతూ రాము నాయక్ భూక్యా రాంబాబు నాయక్, బదవత్ నంద్య నాయక్, అంగోతూ జగ్యా నాయక్,మంగ్యా నాయక్ బోద ఉపేందర్ బనోతు కృష్ణ, దీప్ల నాయక్ దేవసింగ్ నాయక్, కోటేశ్ నాయక్, రామమూర్తి నాయక్, తరదేవి, గుగులత్ లకుపతి నాయక్, ఉపేందర్, చిట్టిబాబు, మంగిలాల్, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఏ డి కోక్య నాయక్,ఆ రాందాస్ నాయక్, టీచర్స్ ఫెడరేషన్ నాయకులు శోభన్ నాయక్, రాములు నాయక్ నాయకులు హలవాత్ బిచ్చు నాయక్ , కులసంగ నాయకులు రవిచంద్ర చౌహాన్, కార్పొరేటర్ దుద్దుకురి వెంకటేశ్వర్లు, మండల తహశీల్దార్, కార్యక్రమ నిర్వహణ ఇన్చార్జి సునీల్ రెడ్డి విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్

- యావత్ భారత్ గర్వించదగ్గ ఆధ్యాత్మికవేత్త సేవాలాల్
- గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధనకు కృషి చేయాలి
- ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొర్ర పాండు
- బోడకొండలో సేవాలాల్ మహారాజ్ కు ప్రత్యేక పూజలు



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 15 ( నగరనిజం ) : గిరిజనులకు దిశను చూపి, హైందవ ధర్మాన్ని చాటిన మహనీయుడు, దేశం గర్వించదగ్గ ఆధ్యాత్మికవేత్త శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అని ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొర్ర పాండు అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా శనివారం మంచాల మండల పరిధిలోని బోడకొండ గ్రామంలో సేవాలాల్ మహారాజ్ యొక్క 286 వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కొర్ర పాండు మాట్లాడుతూ... అడవిబిడ్డల ప్రత్యేకమైన ప్రకృతి, ఆరాధన, ఆధ్యాత్మిక దృక్పథం, సామాజిక సంస్కృతిక జీవన విధానాన్ని కాపాడడం కోసం సేవాలాల్ మహారాజ్ ఎంతో కృషి చేశారని తెలిపారు. ఆయన అనుసరించిన విధానాలు స్ఫూర్తి అడవి జాతులకు రక్షణ కవచంలా నిలిచాయన్నారు. గిరిజనులకు మార్గ నిర్దేశం చేసిన ఆయన చూపిన మార్గం నేటికీ ఆచరణీయమైనదని పేర్కొన్నారు. తరాలు యుగాలు మారినా ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచి ఉంటాయని తెలిపారు. శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ను ఆదర్శంగా తీసుకొని గిరిజన బిడ్డలు అభివృద్ధిలో మరింత పురోగమించాలని పేర్కొన్నారు. సేవాలాల్ మహిమలు చాలా అద్భుతమైనవని కొనియాడారు. గిరిజనుల ఆరాధ్య దైవంగా ప్రతి ఏటా ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. సమాజ శ్రేయస్సు కోసం సంత్ సేవాలాల్ చూపించిన మార్గం ఆదర్శనీయ మన్నారు. గిరిజనులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కస్నానాయక్, బంజారా సోదరులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఘనంగా వేడుకలు



కోటపల్లి /నగరనిజం: కోటపల్లి మండల పరిధిలో సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి సూచనలతో, దిశా కమిటీ మెంబర్ వడ్ల నందు మార్గదర్శకంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.కోటపల్లి మండల అధ్యక్షుడు కందూరి శివకుమార్ ఆధ్వర్యంలో బార్వాది తండా, మద్గుల్ తండా, నాసన్పల్లి తండా, కంకణాలపల్లి గ్రామ పరిధిలోని మలిచేట్పల్లి తండాలో బంజారా సోదరులను కలిసి జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగార్జున రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు రావిరాల రవి, నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, రాజు, నవీన్, బాల్రాజ్, నరేష్, ప్రకాష్ రాథోడ్, కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు. ఆయా గ్రామాల గిరిజన సోదరులు ఈ వేడుకలో ఉత్సాహంగా పాల్గొని జయంతిని ఘనంగా నిర్వహించారు.

## బిజెపి ఎంఎల్సీ అభ్యర్థి ప్రచారం



(హావేళ్ళి ఘణపూర్ మండలం// మెదక్ నగర నిజం ప్రతినిధి) ఫిబ్రవరి 15. మెదక్ జిల్లా కేంద్రంలో బి.జె.వై.యం. మెదక్ జిల్లా అధ్యక్షులు సతీష్ పటేల్ ఆధ్వర్యంలో మెదక్, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ బిజెపి పట్టభద్రుల ఎంఎల్సీ అభ్యర్థి అంజి రెడ్డి ని మరియు టీచర్స్ ఎంఎల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్య కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మెదక్ పట్టణం లోని పాఠశాలలు,కళాశాలలో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విద్యార్థి నాయకుడు శ్రీనివాస్ గౌడ్,ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి కూతురు దీక్షా రెడ్డి,విచ్చేసి రాబోయే రోజులో ప్రశ్నించే గొంతుకను మన మెదక్ జిల్లా నుంచి పంపడానికి పట్టభద్రులు సిద్ధంగా ఉన్నారని కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్రంలో అమలయ్యే విధంగా కృషి చేస్తాడని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి.జె.వై.యం. కార్యవర్గ సభ్యులు నరేన్ దేశ్ పాండే, బిజేవైఎం రాష్ట్ర నాయకులు అర్వింద్ వాల్దాస్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు రాహుల్,పట్టణ అధ్యక్షులు బబ్లు,సన్నీ సాయిరాం, అనిల్, శ్యామ్,ఉదయ్, బిజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి వేడుకలు

- శ్రీ సంత్ సేవాలల్ గొప్ప సంఘసంస్కర్త
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి...




నగర నిజం తాండూర్ ప్రతినిధి ఫిబ్రవరి 15:వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం జయరాం తండాలో ప్రభుత్వం అధికారికంగా శ్రీ సేవాలాల్ మహారాజ్286వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికిముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ హాజరైనారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో బంజారా సోదరులకు పెద్ద పీఠ వేస్తూ బంజారా ఆరాధ్య దైవంగా కొలిచే సేవాలాల్ మహారాజ్ జయంతికి ప్రతి నియోజకవర్గనికి 2.84 లక్షల రూపాయలు కేటాయించాడం జరిగిందని అన్నారు.నేను ఎమ్మెల్యే గెల్చిన మొదటి సంవత్సరమే తాండూరులో బంజారా భవన్ కు శంకుస్థాపన చేయడం జరిగిందని, అతి త్వరలో బంజారా భవన్ అందుబాటులో వస్తుందని అన్నారు. ఈ సమస్త జీవకోటి మాతృరూపంగా భావించే అమ్మభవానిని పూజించాలని, కాని ఫలితం ఆశించవద్దని భోదించాడని అన్నారు. సంత్ సేవాలల్ మహారాజ్ యావత్తు బంజారా సోదరులను ఏకతాటిపైకి తీసుకొచ్చిన గొప్ప మహానుభావులని అన్నారు.జంతుబలి, మద్యపానం ధూమపానంకు వ్యతిరేకంగా బోధనలు చేసే ఎంతో మందిని సత్ప్రవర్తనలో నడిపిన ఆదర్శ పురుషుడు సేవాలాల్ మహారాజ్ అని ఈ సందర్భంగా అన్నారు.భవిష్యత్తు తరాల యువత సేవాలాల్ మహారాజ్ అడుగు జాడల్లో నడవాలని యువతకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, బంజారా సోదరులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మల్కాపూర్ లో ప్రారంభమైన శివ పంచాయతనం శ్రీ దుర్గా మల్లేశ్వర విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం

- ఘనంగా దేవతామూర్తుల ఊరేగింపు కార్యక్రమం..
- శివనామ స్మరణతో మారుమోగిన మల్కాపూర్...



మెదక్ బ్యూరో / నగర నిజం: తూప్రాన్ : మల్కాపూర్ ఆదర్శ గ్రామం లో నూతనంగా అమిరిశెట్టి సతీష్ కుమార్ గుప్త, వీణ దంపతులు నిర్మించిన శివ పంచాయతనం, శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలు శనివారం ఉదయం 8 గంటలకు శాస్త్రోక్తంగా నిర్వహించారు. దేవతామూర్తులను గ్రామంలో ఊరేగింపు నిర్వహించగా మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో మంగళ హారతులతో స్వాగతం పలికారు. అనంతరం గురువంధనం, వేధస్వస్తి, గోపూజ, గణపతి పూజ, పుణ్యాహవచనం, పంచగవ్య, ప్రాషణ, ఋత్విగ్వరణం, యాగశాల ప్రవేశం, అఖండదీప స్థాపన, వాస్తు పూజ, నవగ్రహ సహిత సర్వతిభద్ర మండపారాధన, ప్రధాన కలశ స్థాపన , సాయంత్రం 5 గంటలకు అంకురార్పణ, అగ్ని ప్రతిష్టాపన, మూల మంత్ర జపములు, జలాదివాసం, ప్రదోష కాల పూజలు, హారతి, మంత్ర పుష్పం, తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. ఆలయ వ్యవస్థాపకులు అమీరిశెట్టి సతీష్ కుమార్ గుప్త, వీణ పుణ్య దంపతులు ఆధ్వర్యంలో వేద పండితులు ఘనంగా పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మల్కాపూర్ గ్రామ ప్రజలు, పుర ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, యువకులు, మహిళలు,పరిసర గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

## రామాయపల్లి పెద్ద చెరువులోకి మురికి నీళ్లు వదులుతున్న వైనం

- ప్రజల, ఆవులు , గేదెలు, జీవరాసులప్రాణాలతో చెలగాటం ఆడుతున్న అక్రమ వెంచర్ దారులు.
- రాత్రికి రాత్రే భారీ మురికి నీరు కాలువను రామయ్యపల్లి పెద్ద చెరువులోకి వదలడంపై రైతుల ప్రజా సంఘాల ఆగ్రహం.



మెదక్ బ్యూరో/నగర నిజం: మనోహరాబాద్ వివరాల్లోకి వెళితే మనోహరాబాద్, రామయ్య పల్లి దండుపల్లి శివారులో ఎలాంటి పర్మిషన్ లేకుండా రామాయపల్లి పెద్ద చెరువులోకి మురికి నీళ్లు వదులుతున్న వైనం. ప్రజల, ఆవులు , గేదెలు, జీవరాసులప్రాణాలతో చెలగాటం ఆడుతున్న అక్రమ వెంచర్ దారులు.రాత్రికి రాత్రే భారీ మురికి నీరు కాలువను బరి పైప్లైన్ భారీ మెషిన్ల సహాయంతో రామయ్యపల్లి పెద్ద చెరువులోకి వదలడంపై రైతుల ప్రజా సంఘాల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రామయపల్లి గ్రామానికి చెందిన రైతు మాట్లాడుతూ రాత్రికి రాత్రి మాకు తెలియకుండా రామయపల్లిలోని పెద్ద చెరువు మరియు వ్యవసాయం చేసుకున్నటువంటి వ్యవసాయ పొలంలోకి మురికి కాలువ ఇవ్వడం తో చెరువులో ఉన్న చాపలు, మంచినీటి చెరువు పూర్తిగా దుర్గంధం కావడం జరుగుతుందని, మూగజీవాలు ప్రజలు స్నానం చేస్తే చర్మ రోగాల బారిన పడుతున్నామని మీడియాతో వాపోయారు. ఇప్పటికైనా అక్రమ వెంచర్ దారులు ప్రజల ప్రాణాలు కాపాడాలని మీడియాతో రైతులు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర జనరల్. శివ గౌడ్, బీసీ నాయకులు, రైతు సతీష్ గౌడ్ ప్రజాసంఘాల నాయకులు మీడియా తో తెలిపారు. త్వరలోనే కలెక్టర్ దృష్టికి కలెక్టర్ మంత్రి పొల్యూషన్ కంట్రోల్ కూడా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని మీడియాతో తెలిపారు.

## -సిద్దిపేటలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు - 79 కేసులు నమోదు



మెదక్ బ్యూరో/నగర నిజం: సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణ, అక్రమ రవాణా అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 79 నమోదు చేసినట్లు పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ తెలిపారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... రాజీవ్ రహదారి సహా ఇతర ప్రధాన రహదారులపై వాహనాల తనిఖీలు నిర్వహించామని, జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా తరచుగా సర్ప్రైజ్ తనిఖీలు చేయనున్నట్లు వెల్లడించారు. అలాగే, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా అరికట్టేందుకు పోలీస్ విభాగం గట్టి చర్యలు తీసుకుంటుందని ఆమె తెలిపారు.

**పోలీసులు ప్రజలకు పలు సూచనలు చేశారు:**

**మద్యం సేవించి వాహనాలు నడపవద్దు.**

**ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి.**

**రోడ్డు భద్రత నిబంధనలు పాటించి, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలి.**

జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీలు కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి చేసిన కాట శ్రీనివాస్ గౌడ్



మెదక్ బ్యూరో/ నగర నిజం: పటాన్ చెరు నియోజవర్గానికి చెందిన 17 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వచ్చిన రూ. 8,85,500 విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ గారు పంపిణీ చేసారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రాణపాయ స్థితిలో ఉన్న నిరుపేదల ప్రాణాలను కాపాడేందుకు తెలంగాణ సర్కార్ ఎంతగానో కృషి చేస్తుందని, ఆర్థిక స్తోమతలేక వివిధ అనారోగ్యాలతో బాధ పడుతూ వైద్య సేవలకు డబ్బులు లేని నిరుపేదలకు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా కార్పొరేట్ వైద్యం అందించడంలో సీఎం రేవంత్ రెడ్డి గారు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ఎస్ఎస్ఏ ఉద్యోగుల కుటుంబాలకు న్యాయం చేయాలని "తపస్ మెదక్ జిల్లా శాఖ డిమాండ్"



మెదక్ బ్యూరో/నగర నిజం: చేగుంట మండలంలోని మక్కరాజుపేట పాఠశాలలో పనిచేస్తున్న ఇద్దరు సర్వ శిక్షా అభియాన్ (ఎస్ఎస్ఏ) ఉద్యోగులు రమేష్, శ్రీనివాస్ రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. వీరికి ఉద్యోగ భద్రత లేకపోవడం వల్ల వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో, ప్రభుత్వం తక్షణమే స్పందించి, చనిపోయిన ఉద్యోగుల కుటుంబాలకు 20 లక్షల రూపాయల చొప్పున ఎక్స్గ్రేషియా ప్రకటించాలని తపస్ మెదక్ జిల్లా శాఖ డిమాండ్ చేసింది. అలాగే, అన్ని ఎస్ఎస్ఏ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి, ప్రభుత్వం తరఫున జీవిత బీమా సౌకర్యాన్ని అందించాలని కోరింది. తపస్ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి ఈ అంశాన్ని కౌన్సిల్లో అనేకసార్లు ప్రస్తావించినప్పటికీ, ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమైనదని తపస్ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో భాగంగా ఆఫీసుకు వెళ్ళే మార్గంలో ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమని, ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తున్నామని తెలిపారు. గత రెండు నెలల క్రితం ఉద్యోగ భద్రత, బీమా వంటి డిమాండ్ల సాధన కోసం 28 రోజులపాటు జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరవధిక సమ్మె నిర్వహించినప్పటికీ, ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని తపస్ మెదక్ జిల్లా శాఖ పేర్కొంది. ఈ నేపథ్యంలో, మృతి చెందిన ఉద్యోగుల కుటుంబాల్లో ఒక్కొక్కరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి వారిని ఆదుకోవాలని తపస్ జిల్లా అధ్యక్షుడు జిడ్డి ఎల్లం మీడియాకు తెలిపారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోకపోతే తీవ్ర నిరసనలు చేపడతామని హెచ్చరించారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించాలిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి



మెదక్ బ్యూరో/నగర నిజం:జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రోడ్డు ప్రమాదాల నివారణపై శనివారం సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, నేషనల్ హైవే మరియు ఆర్ అండ్ బి అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ, జిల్లాలో జరిగే రోడ్డు ప్రమాదాల కారణాలను సమీక్షించి, ముఖ్యమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా హైవే మార్గంలో ఓవర్ లోడ్ మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం ప్రధాన ప్రమాద కారణాలుగా గుర్తించారు. వీటిని నివారించేందుకు కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు భద్రతను మెరుగుపరచడానికి కాషన్ బోర్డులు ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి మరియు నేషనల్ హైవే అధికారులకు సూచించారు. అలాగే, రోడ్డు పక్కన "నో షాపింగ్ – నో పార్కింగ్" బోర్డులను ఏర్పాటు చేయడంతో పాటు ప్రమాద సూచికల హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు పాల్గొని రోడ్డు భద్రతకు సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు. సమావేశంలో పాల్గొన్న అధికారులు తమ సలహాలు, సూచనలు తెలియజేశారు.

# చాకలితాని గుట్ట తాండలో సేవాలాల్ జయంతి వేడుకలు



షాద్నగర్ ఫిబ్రవరి 15 నగర నిజం నందిగామ మండల పరిధిలోని చాకలితానిగుట్ట తాండ గ్రామపంచాయతీ శ్రీ శ్రీ సంత సేవాలాల్ 286 వ జయంతి పురస్కరించుకొని గ్రామ పెద్దల ఆధ్వర్యంలో చాకల్ తానిగుట్ట తాండ, సేవాలాల్ గుడి దగ్గర శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ గారి జయంతి వేడుకలు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో మాజీ వైఎస్ ఎంపీపీ మంజుల తులసి రామ్ నాయక్, గబ్బురు నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ రూప్ సింగ్ నాయక్, ఎస్టి సెల్ మండలాధ్యక్షుడు శ్రీను నాయక్, కిషన్ నాయక్, రవి నాయక్, పాల్గొన్నారు.

# ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 15 ( నగరనిజం ) : గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్ అని పీఆర్టీయూ మండల అధ్యక్షులు వరకాల పరమేశ్ అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల సందర్భంగా ఆయన యొక్క చిత్రపటానికి పూలమాలవేసి, ఆవిష్కరణ చేసి ఆయన సేవలను కొనియాడారు. అనంతరం డాక్టర్ పరమేశ్ మాట్లాడుతూ... సంత్ సేవాలాల్ మహారాజ్ ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. సమాజ శ్రేయస్సు కోసం సేవాలాల్ మహారాజ్ చూపించిన మార్గం ఆదర్శనీయమన్నారు. గిరిజన బిడ్డలను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలన్నారు. అనంతరం మండల విద్యాధికారి హీర్యానాయక్, పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు, జీహెచ్ఎం గోవర్ధన్ లను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో రాయపోల్ ఉన్నత పాటశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, పిఆర్టీయూ సంఘం బాధ్యులు ఆనంద్, గోవర్ధన్, హరిప్రసాద్, శంకర్, కృష్ణ, శేషగిరి, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# న్యూ నాగోల్ లోని సిపిఐ కార్యాలయంలో ఘనంగా బొమ్మగాని ధర్మ బిక్షం 103వ జయంతి వేడుకలు



నాగోల్/నగర నిజం : సిపిఐ అనుబంధ ప్రజా సంఘాల కార్యాలయం న్యూ నాగోల్ లోని ఎస్. ఏ డంగే భవన్ లో కందుల సుధాకర్ అధ్యక్షతన ప్రజల మనిషి, స్వాతంత్ర సమరయోధులు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు, మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మ బిక్షం 103వ జయంతిని శనివారం నాడు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీ.సీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి, సిపిఐ మేడ్చల్ జిల్లా నాయకులు బొడ్డుపల్లి కృష్ణ పాల్గొని ధర్మబిక్షం చిత్రమటానికి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ధర్మ బిక్షం జీవితం అందరికీ ఆదర్శమని, ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవి, మమత, సుశీల, సౌజన్య, యు.మల్లేష్, జై.శివ, బిక్ష నాయక్, ఎం. లౌకియా, డి. జైపాల్, కే.శంకర్ నాయక్, విసరి లాల్, సోమాలియా బిచ్చాలి, తదితర ప్రజా సంఘాల నాయకులు, చేతి వృత్తి సంఘాలు, మహిళా సమాఖ్య, యువజన విద్యార్థి, గిరిజన సమాఖ్య, ఏఐటియుసి తదితర ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# జంధ్యం లేనోడు బ్రాహ్మణుడెలా..?

## డా. వై. రాజ్ కుమార్



**నాగోల్ /నగర నిజం : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాని నరేంద్ర మోడీపై కన్వర్టెడ్ బిసి అని అనుచిత వ్యాఖ్యలు చేయడంపై బీజేపీ నగర కార్యవర్గ సభ్యులు డా.వై.రాజ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందుగా జంధ్యం లేని రాహుల్ గాంధీ బ్రాహ్మణుడు ఎలా అవుతారో చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి హోదాలో ఉంటూ ప్రధాని పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైనది కాదని హితువు పలికారు. ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఎప్పుడూ పూర్తి చేస్తారో చెప్పాలని ప్రశ్నించారు.**

# న్యూ ఆర్.బి.ఐ కాలనీలో నేడు జరిగే శ్రీనివాస కళ్యాణ మహోత్సవానికి పెద్ద ఎత్తున పాల్గొనండి





కొత్తపేట్/నగర నిజం :కొత్తపేట్ డివిజన్ పరిధి మోహన్ నగర్ లోని న్యూ ఆర్.బి.ఐ కాలనీ లో గల శ్రీ లక్ష్మీ గణపతి, కార్యసిద్ధి ఆంజనేయ స్వామి, కాశీ విశాలాక్షి సమేత స్పటిక విశ్వేశ్వర స్వామి దేవాలయంలో నిర్వాహకులు ఈమని సూర్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో 16వ తేదీ ఆదివారం నాడు ఉదయం 10 గంటలకు అలివేలు మంగ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నారు. కావున భక్తులు, కాలనీవాసులు, ఇతర కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొని ఆ వెంకటేశ్వర స్వామి కృపకు పాత్రులు కావాలని ఈమని సూర్యనారాయణమూర్తి కోరారు. మధ్యాహ్నం 1 గంటలకు అన్నప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు.

# హయత్ నగర్ బంజారా కాలనీలో ఘనంగా శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలు



హయత్ నగర్/నగర నిజం : హయత్ నగర్ లోని బంజారా కాలనీలో బంజారా సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలు సేవలాల్ మహారాజ్ భోగ్ బండారో అంగరంగ వైభవంగా జరిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బంజారా వాసులు, కాలనీవాసులు, రామావత్ నజీ మంగయ్య నాయక్, బంజారా కాలనీ ప్రెసిడెంట్ కె. దేవి జాన్జియా నాయక్, సీనియర్ నాయకులు జాటోత్ పంతు నాయక్, సీనియర్ నాయకులు మూడవత్ ఘశిరం నాయక్, సీనియర్ నాయకులు కారంటోత్ పాండు నాయక్, బంజారా సేవా సమితి ప్రెసిడెంట్ మేగవత్ గోవర్ధన్ నాయక్, వద్తయ్య బలరాం నాయక్, కారంటోత్ అంజ్జమ్మ భిక్కు నాయక్, బాణావత్ దేవరాం నాయక్, కొర్ర గోపాల్ నాయక్, రామావత్ గోపాల్ నాయక్, మెగావత్ మోహన్ నాయక్, కారంటోత్ బిచ్చు నాయక్, మూడవత్ శ్రీను నాయక్, రామావత్ భగవాన్ నాయక్, ధనవత్ చిన్య నాయక్, కె. సాయి నాయక్, ఆర్. నిరంజన్ నాయక్, జె.సాయి నాయక్, బి. పన్య నయక్, మూడవత్ జబ్బార్ నాయక్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# బి.ఎన్. రెడ్డి నగర్‌లో బాలాజీ రామ్‌దేవ్ మిఠాయి భండార్ షాప్ ప్రారంభం




బి.ఎన్.రెడ్డి నగర్/నగరనిజం: బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని వైదేహి నగర్ శివాలయం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన బాలాజీ రామ్‌దేవ్ మిఠాయి భండార్ మిఠాయి దుకాణాన్ని బి.ఎన్. రెడ్డి నగర్ డివిజన్ మహానగర పాలక సంస్థ (జిహెచ్ఎంసి) కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మిఠాయి దుకాణ యజమానులు మునిరామ్ జీ, పవన్ జీ, అలాగే కాలనీ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కిషన్ రావు, శివరామ్ ప్రసాద్, కోటేష్ పాల్గొన్నారు. అలాగే పార్టీ విభాగపు కార్యనిర్వాహక అధ్యక్షుడు విష్ణువర్ధన్ రావు, ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు శ్రీధర్ రావు, మహేందర్ రెడ్డి, రంగారెడ్డి పట్టణ జిల్లా భారతీయ జనతా యువ మోర్చా కార్యదర్శి పవన్ రెడ్డి హాజరై నూతన దుకాణ యజమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు ఉత్తమమైన మిఠాయిలు అందుబాటులోకి తీసుకువచ్చిన బాలాజీ రామ్‌దేవ్ మిఠాయి భండార్ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ దుకాణం ప్రజలకు ఉత్తమమైన సేవలు అందిస్తుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, కాలనీ వాసులు హాజరై మిఠాయిల రుచిని ఆస్వాదించారు.

# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి

- పోచమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి
- ఆదిభట్ల మున్సిపల్ మాజీ చైర్మన్ నిరంజన్ రెడ్డి
- దేవాలయ నిర్మాణానికి రూ.50 వేల విరాళం



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 15 ( నగరనిజం ) : ప్రతి ఒక్కరూ భక్తి,భావనను ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని ఆదిభట్ల మున్సిపల్ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి అన్నారు. శనివారం ఆదిభట్ల మున్సిపల్ పరిధిలోని చింతపల్లిగూడ పోచమ్మ అమ్మవారి దేవాలయంలో ఆయన పోచమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ... పోచమ్మ అమ్మవారి దయతో ప్రజలంతా సుఖ,సంతోషాలతో పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని రైతులంతా సుభిక్షంగా ఉండాలని కోరినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు వివరించారు. రూ.2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. దేవాలయ అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ భక్తి,భావనతో ఆధ్యాత్మికతతో మెలగాలని అన్నారు. పోచమ్మ అమ్మవారు ఆశీస్సులు చింతపల్లిగూడ గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ సుసంపన్నంగా ఉండాలని ఆ పోచమ్మ అమ్మవారిని వేడుకున్నట్లు పేర్కొన్నారు. అనంతరం పోచమ్మ దేవాలయ నిర్మాణానికి రూ.50 వేల రూపాయల విరాళాన్ని అందజేశారు. అనంతరం దేవాలయ కమిటీ సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డిని శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సంధ్య దయాకర్, దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

### సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పి. బ్రహ్మయ్య

### సీఐటీయూ ఆధ్వర్యంలో ఆటో కార్మికుల నిరసన



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 15 ( నగరనిజం ) : ఆటో యూనియన్ కార్మికులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పెండ్యాల బ్రహ్మయ్య డిమాండ్ చేశారు. యాచారం మండల పరిధిలోని మాల్ కేంద్రంలో ట్రాన్స్ పోర్టు కార్మికుల యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి పెండ్యాల బ్రహ్మయ్య, మండల కన్వీనర్ ఎస్ చందునాయక్ లు మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం పాటు గడుస్తున్న ఫ్రీ బస్సు వల్ల నష్టపోతున్న ఆటో డ్రైవర్లకు ఎలాంటి ప్రకటన చేయలేదని మండిపడ్డారు. పలుమార్లు రాష్ట్ర నాయకులకు పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చిన చర్చలకు పిలవకుండా కాలయాపన చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర నాయకులతో చర్చలు జరిపి ఎన్నికల హామీని ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి రూ.12 వేల రూపాయలు అమలుకు ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్, ధరలు తగ్గించి, జిఎస్టిలోకి తీసుకోవాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా 60 మంది ఆటో డ్రైవర్లు గుండెపోటు, ఆత్మహత్య చేసుకున్నారని, ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 2019 మోటార్ యాక్ట్ చట్టాన్ని రద్దు చేయాలని కోరారు. లేనిపక్షంలో కార్మికులకు చైతన్యపరిచి ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో మాల్ మినీ ట్రాన్స్ పోర్టు యూనియన్ సభ్యులు, అధ్యక్షులు దాసరి సతీష్, ఏర్పుల మహేష్, కూన శ్రీరాములు, రమేష్, ముద్దం జంగయ్య, జంగయ్య, కానమోని శ్రీనివాస్, గోపాల్, బందెల కృష్ణ, రమేష్, బంగారి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాల పదవి కాలాన్ని పొడిగించడం హర్షణీయం

### తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్ జక్క కృష్ణారెడ్డి



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 15 ( నగరనిజం ) : తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్ గా 5 సంవత్సారాలు తన పదవీ కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా సహకరించిన సంఘం చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు, రైతులకు డైరెక్టర్ జక్క కృష్ణారెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన సంఘం అభివృద్ధికి 5 ఏళ్లు సహకరించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి, రైతులకు, పాలకవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. రైతుకు ఆర్థిక సహకారాన్ని అందించి, రైతు సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతన్నలు బాగుండాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి ధ్యేయమన్నారు. అదేవిధంగా సహకార సంఘాల పాలక వర్గాల పదవీ కాలాన్ని మరో 6 నెలలు పొడిగించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్యకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఒమేగా డిగ్రీ కళాశాల వార్షికోత్సవ వేడుకలు





నాగోల్ ఫిబ్రవరి 15 (నగర నిజం) : బాల్యం నుంచి విద్యార్థులు ఎదిగి వారి కలలను సాకారం చేసుకునే వేదిక డిగ్రీ కాలేజీలని ఒమేగా డిగ్రీ కళాశాలల అధినేత నాగం మోహన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఒమెగా డిగ్రీ కళాశాల హబ్సిగూడ బ్రాంచ్ వారు నాగోల్ పరిధి లోని నిమంత్రన్ ప్యాలెస్ లో శనివారం నిర్వహించిన వార్షికోత్సవానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 20 సంవత్సరాల నుంచి దిగ్విజయంగా కొనసాగుతున్న ఒమెగా డిగ్రీ కళాశాల 20 బ్రాంచీలతో కొనసాగుతోందని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం కళాశాలల నుంచి వేల మంది విద్యార్థులను ఇంజనీర్లుగా, డాక్టర్లుగా, ప్రభుత్వ ఉద్యోగులగా తీర్చిదిద్దు తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు వారి కలలను సాకారం చేసుకునేదుకు మా ఒమెగా కాలేజీ సరైన వేదిక అని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో చూపర్లను అలరించారు. ఈ కార్యక్రమంలో ఒమేగా విద్యా సంస్థల వైస్ చైర్మన్ మాలతి రెడ్డి హబ్సిగూడ బ్రాంచ్ ప్రిన్సిపాల్ శ్రీదేవి, అధ్యాపకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

NN NEWS
నగర నిజం

NN
NEWS
నగరనిజం

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE